RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 23 నవంబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:146



# ప్రజాబలం

## 23 నవంబర్ 2025 ఆదివారం

## మోడీని ప్రత్యర్థులు గెలిపిస్తున్నారు !

2019 ఎన్నికల తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాట ఇది. కేజ్రీవాల్ మోడీ అభిమని కాదు. కానీ ఎన్నికల ఫలితాలను చూసి ఆయనకు అలా చెప్పాలని అనిపించింది. ఇప్పటికి ఆరేళ్లు గడిచాయి. ఎన్నో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్ ఎన్నికలూ జరిగాయి. కానీ అరవింద్ కేజ్రీవాల్ చెప్పింది మాత్రం తప్పు కాలేదు. ఇప్పటికీ మోదీని ఎవరూ ఓడించలేకపోతున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధారణ రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి బీజేపీ, నితీష్ కూటమి గెలుస్తుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే అక్కడ 20 ఏళ్లులో మధ్యలో కొద్ది రోజులు తప్ప అంతా నితీష్ కుమారే సీఎంగా ఉన్నారు. అంతకు ముందు ఎప్పుడో ఏడేళ్ల పాటు సీఎంగా చేసిన లాలూ ప్రసాద్ యాదవ్ జంగిల్ రాజ్ ను గుర్తు చేసి.. ఆయనను ఇరవై ఏళ్లుగా ఓడిస్తున్నారు. కానీ ఇరవై ఏళ్ల పాటు బీహార్ .. దేశంతో పాటు ముందుకు పోలేదని అక్కడి ప్రజలు వలస బాటలో ఉండి.. ఇతర రాష్ట్రాల్లో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని మాత్రం గుర్తించడం లేదు. ఇరవై ఏళ్లలో చాలా రాష్ట్రాలు ముందుకెళ్లాయి. కానీ బీహార్ ప్రజలు మాత్రం ఆయా రాష్ట్రాల్లో కూలీ పనులు చేసుకోవడానికే ఉయోగపడుతున్నారు. ఎందుకు బీహార్ మారడం లేదని ప్రజలు ప్రశ్నిస్తారని ..నితీష్ కుమార్ ను తరిమేస్తారని అనుకున్నారు. కానీ జరిగింది వేరు. తిరుగులేని మెజార్టీతో బీజేపీ, జేడీయూ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలను చూసి అందరూ మరోసారి మోడీ జయహో అంటున్నారు. ఆయనను ఓడించే లీడర్ లేడని.. ఆయనకే విసుగు వచ్చి రిటైర్మెంట్ తీసుకుంటేనే ఇతరులకు అవకాశం వస్తుందని విశ్లేషిస్తున్నారు. జరుగుతున్న రాజకీయాలను.. వస్తున్న ఫలితాలను చూస్తే.. కేజ్రీవాల్ అభిప్రాయంతో విభేధించేవారు దాదాపుగా ఉండరు.నరేంద్రమోడీ ఎలా గెలుస్తున్నారు? ఇది చాలా మందికి అర్థం కాని విషయం. ఖచ్చితంగా ఓడిపోతారనుకున్న చోట్ల గెలుస్తున్నారు. గెలుస్తారని అనుకున్న చోట్ల ఇంకా బీభత్సంగా గెలుస్తున్నారు. అలాగని ఆయనకు గెలుపులే కాదు కొన్ని పరాజయాలూ ఉన్నాయి. అవి ఆయన ఇమేజ్ ను ఏ మాత్రం తగ్గించడం లేదు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతీయ జనతా పార్టీకి తిరుగులేకుండా పోయింది. ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పార్టీ ఇప్పుడు అంతటా విస్తరించింది. బెంగాల్ లాంటిచోట్ల కూడా పాతుకుపోయిందంటే.. ఇక తెలంగాణ ఓ లెక్క లేదు. 2014 మే 26న నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి అన్నీ తిరుగులేని విజయాలే వచ్చాయి. 2022 గుజరాత్‌లో 156 సీట్లతో 'ఎవర్-విన్నింగ్' రికార్డ్, 2024 మహారాష్ట్రలో 132 సీట్లతో 88% స్ట్రైక్ రేట్ మోడీ హయాంలో బీజేపీ అసెంబ్లీల్లో రికార్డుల సృష్టించింది. 2017లో ఉఖలో 312 సీట్లు సాధించింది. 2018లో ఓఖ, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో మెజారిటీలు. 2019లో కాంగ్రెస్‌ను దాటి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా మారింది. గుజరాత్‌లో 3 ముఖ్యమంత్రులు మారినా 156 సీట్లు వచ్చాయి. మరోసారి గుజరాత్ లో ఎన్నికలు జరిగినా బీజేపీనే గెలుస్తుంది. మరో పార్టీ గెలిచే అవకాశం లేదు. ఎందుకంటే అక్కడ ప్రత్యర్థి ఎదగడం లేదు. ఒక్క గుజరాత్ కాదు.. చాలా రాష్ట్రాల్లో బీజేపీని మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారు కానీ.. ప్రత్యామ్నయంగా ఉన్న పార్టీలకు అసలు చాన్స్ రావడం లేదు. అలాంటి రిస్క్ తీసుకోవాలని ప్రజలు అనుకోవడం లేదు.

బీజేపీ, మోడీ ఇలా ఎందుకు గెలుస్తున్నారంటే.. దానికి ప్రధాన కారణం?మోదీకి ధీటైన నేత లేకపోవడం మాత్రమే కాదు?విపక్షాల్లో సరైన ఐక్యత లేకపోవడం కూడా. కేజ్రీవాల్ చెప్పినట్లుగా ఆయన వ్యతిరేకులు కూడా ఆయనను గెలిపించేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. సాయం చేస్తూ ఉంటారు. కాకపోతే నేరుగా కాదు.. వారి చేతకాని తనం, అనైక్యత వల్ల. 2014లో బీజేపీ ఒంటరిగా 282 సీట్లు, 2019లో 303 సీట్లు, 2024లో కూటమితో 293 సీట్లు గెలుచుకోగలిగినప్పుడు కాంగ్రెస్-నేతృత్వంలోని యూపీఏ 2014లో 44 సీట్లకు, 2019లో 52 సీట్లకు పరిమితమైంది. 2024లో ఎఔఆఎం కూటమి 234 సీట్లు సాధించినా, ఒక్క రాష్ట్రంలో కూడా బీజేపీని పూర్తిగా తుడిచిపెట్టలేకపోయింది. అసెంబ్లీ పరంగా కూడా అంతే. ఉత్తరప్రదేశ్‌లో 2017లో 312 సీట్లు, గుజరాత్‌లో 2022లో 156 సీట్లు, మహారాష్ట్రలో 2024లో 132 సీట్లు ఈ రికార్డులు సృష్టించినప్పుడు విపక్షాలు విడివిడిగా పోటీ చేశాయి. కలిసి పోటీ చేసినా వారి మధ్య ఐక్యత లేదు. , ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ-కాంగ్రెస్ కూటమి 2022లో కూడా బీజేపీని ఆపలేకపోయింది. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో రీజనల్ పార్టీలు బలంగా ఉన్నా, జాతీయ స్థాయిలో ఒకే నినాదం, ఒకే నాయకత్వం లేకపోవడం బీజేపీకి లాభించింది. అందుకే "బీజేపీ గెలవడం కంటే విపక్షాలు ఓడిపోతున్నాయి" అని ఎక్కువగా అభిప్రాయం వినిపిస్తోంది. బీజేపీ యంత్రాంగం, ఆర్ఎస్ఎస్ నెట్‌వర్క్, కార్పొరేట్ ఫండింగ్, మీడియా డామినెన్స్, ఏజెన్సీల వినియోగం ? ఇవన్నీ కూడా విపక్షాలను బలహీనపరుస్తున్నాయి. అలాగే విపక్షాలు తమ ఇంటర్నల్ గొడవలు, నాయకత్వ సంక్షోభం, స్థానిక-జాతీయ వ్యూహాల మధ్య అంతరం తొలగించుకోలేకపోవడంతో.. మోదీ పని సులువు అవుతోంది.విపక్షాల బలహీనత ఎక్కువే. కానీ మోదీ పాలనా విజయాలను తక్కువ చేయలేం. దేశానికి రాచపుండులా పట్టి పీడిస్తున్న సమస్యలకు ఆయన సులువుగా పరిష్కారం చూపించారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్లలో ఎవరూ తాకలేని, తాకితే రాజకీయంగా నష్టోతామని అధికారంలో ఉన్న పార్టీలు భయపడిన అతి సున్నితమైన సమస్యలను నరేంద్ర మోదీ ప్రభుత్వం ధైర్యంగా ఎదుర్కొని శాశ్వతంగా పరిష్కరించింది. ఈ నిర్ణయాలు కేవలం చట్టపరమైన మార్పులు మాత్రమే కాదు ? దేశ ఐక్యత, భావోద్వేగాలు, జాతీయ గర్వాన్ని తాకిన చారిత్రాత్మక విజయాలు. 2019 ఆగస్టు 5న పార్లమెంట్ రెండు సభల్లోనూ ఆర్టికల్ 370, 35ం రద్దు చేసి జమ్మూ-కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చారు. 1949లో "తాత్కాలిక నిబంధన"గా పెట్టిన ఈ ఆర్టికల్‌కు ఏడు దశాబ్దాల తర్వాత శాశ్వత ముగింపు పలికారు. ఫలితంగా కశ్మీర్ మారిపోయింది. 492 ఏళ్ల రామజన్మభూమి ? బాబ్రీ మసీదు వివాదానికి మోదీ హయాంలోపరిష్కారం లభించింది. దేశవ్యాప్తంగా ఒక్క గొడవ లేకుండా శాంతియుతంగా పరిష్కారం జరగడం చరిత్రలోనే అరుదైన ఘట్టం. ఆలయం కూడా నిర్మితమయింది. ఇప్పుడు అయోధ్య రోజుకు 2-3 లక్షల భక్తులతో నిండిపోతోంది ? హిందూ-ముస్లిం సామరస్యానికి చిహ్నంగా మారింది. ఈశాన్య రాష్ట్రాల్లో 2014 వరకు 30కి పైగా సాయుధ సంస్థలు యాక్టివ్‌గా ఉండేవి. మోదీ ప్రభుత్వం 11 ఏళ్లలో 12 పెద్ద శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది . దాదాపు 10,000 మంది మిలిటెంట్లు ఆయుధాలు వదిలిపెట్టారు. 1947 విభజన తర్వాత పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చిన హిందూ, సిక్ఖ్, జైన్, బౌద్ధ, పార్సీ శరణార్థులకు 2024 మార్చి 11 నుంచి సీఏఏ కింద పౌరసత్వం మంజూరు ప్రారంభమైంది. ఇప్పటివరకు 14,000 మందికి పౌరసత్వం ఇచ్చారు. దశాబ్దాలుగా శిబిరాల్లో బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తోంది. ఈ సమస్యలను ఎవరైనా పరిష్కరించచగలరని ఎవరూ ఊహించలేదు. కానీ మోదీ చేశారు. ఇవే కాదు.. అభివృద్ధి పరంగా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రంగా .. గత పదకొండేళ్లలో దేశంలో అనూహ్యమైన మార్పులువస్తున్నాయి. ఇది మోదీ పాలనా ఘనతే. మోడీ ప్రధాని అయితే ముస్లింలకు బ్రతుకు ఉండదని చాలా మంది అనుకున్నారు. కానీ అలాంటి అనుమానాలను మోడీ ఏటా పంచలు చేశారు. ముస్లింలపై దేశంలో ఎక్కడా వివక్ష లేదు. ప్రభుత్వ పరంగా వారిపై బాధ్యతలను ఎప్పుడూ విస్మరించలేదు. పాలనలో వెల్ఫేర్ పథకాలు, శిక్షణలు, ఆర్థిక సహాయాలు ముస్లింలకు రేషియో ప్రకారం అందుతున్నాయి. మైనారిటీలకు రూ. 22,000 కోట్లు 2014-2024 మధ్యలో కేటాయించారు. ముస్లింలకు రూ. 32 కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఖఓంజలో 11.8 కోట్ల ఇళ్లలో మైనారిటీలకు ప్రాధాన్యత , అయుష్మాన్ భారత్‌లో ముస్లింలు లబ్ధిదారులు, ముస్లిం మహిళలకు త్రిపుల్ తలాక్ రద్దు వంటివి చేసి చూపించారు.. నరేంద్రమోడీ గెలుపుల గురించి.. "నరేంద్ర మోడీ ఒక వ్యక్తి కాదు? ఒక దృగ్విషయం. ఆయన్ని ఓడించాలంటే ముందు ఆ దృగ్విషయాన్ని అర్థం చేసుకోవాలి." అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఓ సందర్భంలో వ్యాఖ్యానించిన విషయం వీరు గుర్తు చేసుకోవచ్చు. ముందు నరేంద్రమోదీని ఓడించాలంటే.. ఆయన బలాలను గుర్తించాలి. బలహీనతలను గుర్తించాలి.

# రవాణా శాఖ లో ఎన్ఫోర్స్మెంట్ ను మరింత కఠినతరం చేయండి

**రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ఎన్ఫోర్స్మెంట్ కోసం కొత్తగా ఏర్పడిన 33 జిల్లా స్థాయి బృందాలు ,3 రాష్ట్ర స్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ నిరంతర తనిఖీలు చేపట్టాలి..**

**వ్యవసాయ సంబంధిత ట్రాక్టర్ లు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎన్ఫోర్స్మెంట్ చేయాలి**

**10 రోజుల వ్యవధిలో కొత్తగా ఏర్పడిన బృందాల ద్వారా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 4748 కేసులు ,3420 వాహనాలు సీజ్**

**హెవీ వెహికిల్ డ్రైవర్స్ కి పునశ్చరణ ట్రైనింగ్ ఏర్పాటు చేయండి**

**మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ వాహనాల్లో ఓవర్ లోడ్ కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలి**

**ఓవర్ లోడ్ చేసిన వాహనాల సీజ్, రెండవ సారి పట్టుబడితే పర్మిట్ రద్దు ,డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ రద్దు.**

**జనవరి లో జరిగే రోడ్డు భద్రతా మాసం పై కార్యాచరణ రూపొందించండి..**

**రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి కొద్ది రోజులుగా రవాణా శాఖ అమలు చేస్తున్న సంస్కరణలపై మరింత కఠిన తరం చేసేలా రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించే విధంగా అధికారులు పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఇందుకోసం ఎన్ఫోర్స్మెంట్ వేగవంతం చేయడానికి ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో డిటిసి, ఆర్టిఏ ఇతర అధికారులు నిరంతరం ఇందులో తనిఖీలు చేపడుతున్నారు. తనిఖీలు ఏ బృందం ఎక్కడ చేపడుతుంది అనేదానిపై ముందస్తు సమాచారం లేకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటలకి ఆయా బృందాలకు సమాచారం అందించి తనిఖీలు చేపట్టింది. గత 10 రోజుల వ్యవధిలో తనిఖీలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపైన 4748 కేసులు నమోదు చేయబడ్డాయి. మొత్తం 3420 వాహనాలు సీజ్ చేయబడ్డాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు మరింత తనిఖీలు ముమ్మరం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండడంతో దాని మీద ఎక్కువగా దృష్టి సారించారు. ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్ తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్ రద్దు చేయడంతో పాటు, వాహనం నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోనున్నారు . అయితే ఓవర్ లోడ్ పై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో అక్కడే నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

హెవీ వెహికల్ డ్రైవర్ కి లైసెన్సు రెన్యువల్ సమయంలో పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేసేలా కార్యాచరణ తీసుకోవాలని సూచించారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తున్న సమాచారాన్ని ప్రజల నుండి సమాచారం వచ్చిన రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. గత సంవత్సరం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవం మంచి ఫలితాలు ఇచ్చిందని ఈ సారి జనవరిలో జరిగే రోడ్డు భద్రత మాసోత్సవాలపై ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో విద్యార్థులు, డ్రైవర్లు, కార్మికులు, పోలీసులు, అధికారులు భాగస్వామ్యం ఉండేలా ఇప్పటి నుండి అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల నుండి కాలేజీ వరకు వ్యాసరచన పోటీలు, రోడ్డు నిబంధన పై నాటకాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఇందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా చేసి ప్రమాదాలు తగ్గించి మరణాల రేటు నివారించేలా కార్యాచరణ తీసుకోవాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖలో పెండింగ్ లో ఉన్న ఖాళీల భర్తీ చేయడంతో పాటు , ప్రమోషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పది రోజులకు ఒకసారి ఎన్ఫోర్స్మెంట్ పై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు.

సమీక్ష సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి , రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు రమేష్, చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య లు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ చేసిన మంత్రి సీతక్క





ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా సంఘాలకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 370 సంఘాలకు రూ 4.కోట్ల 50 లక్షల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి వర్యులు సీతక్క మాట్లాడుతూ నిజంగా మహిళలు సంతోషంగా ఉండాలని అటువంటి లక్ష్యంతోటి మన ముఖ్యమంత్రి రెడ్డి ఇందిర మహిళా శక్తి సంఘాలను బలోపేతం చేయాలని ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి రోజే నుంచి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతోనే పని చేస్తున్నారని అన్నారు.

అనంతరం ములుగు మండల పరిధిలోని 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముబారక్ చెక్కులను మంత్రి అందచేశారు.

ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్లు, సత్తి రెడ్డి, రాములు, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ నార్త్ ఈస్ట్ రాష్ట్రాల సాంస్కృతుల సంగమం

## తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్

## మూడు రోజుల పాటు నగర ప్రజలను అలరించిన భిన్న కార్యక్రమాలు

తెలంగాణాకు ఈశాన్య రాష్ట్రాలకు మధ్య పటిష్టమైన సాంస్కృతిక సామీప్యత, చారిత్రకంగా, సామాజిక సామీప్యత చాలా ఉంది. ప్రధానంగా తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం లలో వైవిధ్యమైన సాంస్కృతిక ఆచారాలు, ఉత్సవాలు,నృత్య రీతులు, భాషల మధ్య అత్యంత సాన్నిహిత్యం కనిపిస్తుంది. ప్రధానంగా తెలంగాణా రాష్ట్ర సాధనకై జరిగిన సుదీర్ఘ పోరాటం తో 2014లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైనది. అదేవిధంగా, స్వయంపాలన, సంస్కృతి పరిరక్షణ, ఆత్మగౌరవ పాలనకై ఈశాన్య రాష్ట్రాలు కూడా ఉద్యమాలు చేశాయి. ఫలితంగా నాగాలాండ్ 1963 లోనూ, మేఘాలయ 1972లో ఏర్పాటయ్యాయి. ఇక్కడి జానపదాల కళలు, చేనేతలకు మధ్య కూడా దగ్గరి సామీప్యత ఉంది. ఈశాన్య రాష్ట్రాలలో దేశంలోనే అత్యధిక గిరిజన జనాభా ఉండగా తెలంగాణలోనూ ఆదివాసీ, లంబాడీ, గోండు, యానాది తదితర గిరిజన తెగలున్నాయి.

అయితే, ఈ ఇరు ప్రాంతాల మధ్య కళా, సాంస్కృతిక, చారిత్రక, క్రీడా, వ్యవసాయ సంస్కృతిక బంధం మరింత పటిష్ట అయ్యే విధంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ, హైదరాబాద్ లో మొట్ట మొదటిసారిగా తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ కు రూపకల్పన చేయడమే కాకుండా, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అద్భుతంగా నిర్వహించారు. నవంబర్ 20 ,21 ,22 తేదీల మధ్య జరిగిన ఈ తెలంగాణ నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నభూతో, నా భవిష్యత్ మాదిరిగా జరిగింది. కర్త, కర్మ, క్రియ అన్నీ తానుగా పర్యవేక్షించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ ఫెస్టివల్ విజయానికి పరోక్ష కారకులయ్యారు.

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్న ప్రారంభ సమావేశంతో మొదలైన ఈ మూడు రోజుల కళా, సాంస్కృతిక, క్రీడా, సామాజిక ఉత్సవం 22వ తేదీన ముగిసింది. ఫైన్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, లిటరేచర్, విమెన్ ఎంపవర్మెంట్, ఫిలిం ఫెస్టివల్, స్పోర్ట్స్ రంగాల్లో ఇరు ప్రాంతాల మధ్య ఉన్న బంధాన్ని తెలియచేసేవిధంగా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రధానంగా ఫైన్ ఆర్ట్స్ రంగంలో ఇరు ప్రాంతాలకు చెందిన పెయింటింగ్స్, ఫోటో ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలు,సాహిత్య చర్చలు నిర్వహించారు. లిటరేచర్ లో సాహిత్య అకాడమీ గ్రహీతలైన గోరటి వెంకన్న, అలక్ నంద దాస్ గుప్త, అంపశయ్య నవీన్,అనిందయో రాయ్, గీతా రామస్వామి లాంటి ప్రముఖులు పాల్గొన్నారు. మహిళా సాధికారత, స్పోర్ట్స్, ఫిలిం ఫెస్టివల్ లను అద్భుతంగా నిర్వహించారు. ప్రధానంగా, ఐమాక్స్ లో నిర్వహించిన ఫిలిం ఫెస్టివల్ లో త్రిపుర, సిక్కిం,అస్సామీ,మేఘాలయ, మణిపూర్ రాష్ట్రాల ప్రముఖ సినిమాలతోపాటు తెలంగాణాకు చెందిన బలగం, పొట్టెల్, నా బంగారు తల్లి, మల్లేశం లాంటి సినిమాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ నటులు ప్రియాదర్శి, దిల్ రాజు, తమ్మారెడ్డి భరద్వాజ, సమాచార శాఖ కమీషనర్ ప్రియాంక, ఈశాన్య రాష్ట్ర నటులు, దర్శకులు పాల్గొన్నారు.తెలంగాణా-ఈశాన్య రాష్ట్రాల క్రీడలపై చర్చా గోష్ఠులు, ఫుట్ బాల్ ప్రదర్శన మ్యాచ్ లు అద్భుతంగా జరిగాయి. ప్రధానంగా, ఇరు ప్రాంతాలకు చెందిన సృజనాత్మకతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఫ్యాషన్ షో హైలెట్ గా నిలిచింది. నవంబర్ 22 న హైటెక్స్ లో జరిగిన ముగింపు సమావేశంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లు పాల్గొనడంతో ఈ మూడు రోజుల కార్యక్రమాలు అద్భుతంగా ముగిశాయి. తిరిగి, రెండవ విడత కార్యక్రమాలు నవంబర్ 25 వ తేదీ నుండి 27 వరకు హైదరాబాద్ లో జరుగనున్నాయి.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 23 నవంబర్ 2025 ఆదివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:146

# అందె శ్రీ ఒక కోహినూర్ వజ్రం




**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**రవీంద్ర భారతి లో ప్రముఖ రచయిత అందెశ్రీ సంస్మరణ సభ.. హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులు అడ్లూరి లక్ష్మణ్,పొన్నం ప్రభాకర్,దామోదర రాజనర్సింహ,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అందెశ్రీ కుటుంబ సభ్యులు,కవులు, కళాకారులు,భారీ ఎత్తున పాల్గొన్న అందే శ్రీ అభిమానులు.

అందే శ్రీ సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ

అందె శ్రీ నాకు అత్యంత అప్తుడు..నా మనసుకు దగ్గరి వాడు

తెలంగాణ సమాజం చైతన్యవంతమైనది..

ఎంత అమాయకంగా కనిపించినా అవసరమైనప్పుడు పోరాట పటిమను ప్రదర్శిస్తుంది..

రాచరికం, ఆధిపత్యం హద్దు మీరినప్పుడు కవులు, కళాకారులు తమ గొంగడి దుమ్ము దులిపి పోరాటంలోకి దూకారు..

నిజాం కు వ్యతిరేకంగా బండి యాదగిరి బండెనక బండి కట్టి అని గళం విప్పితే సర్కార్ పీఠం కదిలింది..

సమైక్యవాదాలకు వ్యతిరేకంగా గద్దర్ ,గూడా అంజన్న, అందె శ్రీ, గోరేటి వెంకన్న తెలంగాణ విముక్తి కోసం మలిదశ ఉద్యమానికి పునాదులు వేశారు..

బడి మొహం ఎరుగని అందె శ్రీ జయ జయ హే తెలంగాణ పాట రాసి స్ఫూర్తిని నింపారు..

ప్రతి తెలంగాణ గుండె కు జయ జయహే తెలంగాణ పాటను అందె శ్రీ చేర్చారు..

జయ జయ హే తెలంగాణ పాట ను రాష్ట్ర అధికార గీతంగా అందరూ భావించారు..

కాని ఆ నాటి పాలకులు జయ జయ హే తెలంగాణ పాట మూగబోయింది..

అధికారం శాశ్వతం అని వారు ఆ నాడు భావించారు..

తెలంగాణ లో స్ఫూర్తిని నింపిన కవులు, కళాకారుల గానం తెలంగాణలో వినిపించకుండా కుట్ర చేశారు..

పెన్నులపైన మన్ను కప్పితే గన్ను లై మొలకెత్తుతాయని , గడీలను కూల్చుతాని అందె శ్రీ నిరూపించారు..

ఇప్పుడు తెలంగాణ నాలుగుకోట్ల ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటను నిత్యం పాడుకుంటున్నారు..

అందె శ్రీ కుటుంబాన్ని ఆదుకోవడం నా బాధ్యత..

తెలంగాణలో ప్రజా పాలన రావాలని గద్దర్,అందె శ్రీ కోరుకున్నారు..

అందె శ్రీ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాం.. అందె శ్రీ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నాం, ఆయన పుస్తకం నిప్పుల వాగును ప్రతి గ్రంథాలయంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నాం..

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది కవులకు 300 గజాల ఇంటిస్థలం ఇచ్చాం.

.భారత్ ఫ్యూచర్ సీటీలో వారికి ఇంటిని నిర్మించి ఇస్తాం..

దేశంలో వర్గీకరణ అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే..

వర్గీకరణ అమలు వల్ల దళితుల్లో అత్యంత వెనుకబడిన వాళ్లు డాక్టర్లు అవుతున్నారు..

నా మంత్రి వర్గంలో నలుగురు దళితులు మంత్రులుగా ఉన్నారు. .

కవులు ఎంత మంది ఉన్నా తెలంగాణ చరిత్రలో అందె శ్రీ ఒక కోహినూర్ వజ్రంలా నిలిచిపోతారు..



## జూబ్లీ హిల్స్ నివాసం లో సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ .

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన సీఎం..యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ తో పాటు ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మక కార్యక్రమాలను మధ్యప్రదేశ్ సీఎం కి వివరించిన ముఖ్యమంత్రి.



## ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒక రోజు హైదరాబాద్ పర్యటన..

బేగంపేట ఎయిర్ పోర్ట్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వీడుకోలు పలికిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ,ఉన్నతాధికారులు

# విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే మా సంకల్పం

**కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో 'అగ్రగామి'గా తెలంగాణ**

**యువతకు స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై ఫోకస్**

**'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్' లో మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**విద్యా వ్యవస్థలో సమూల మార్పు తేవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కూకట్ పల్లిలోని జేఎన్టీయూ హెచ్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ - 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఏఐ'లో బెంచ్ మార్క్ ను సెట్ చేసేలా అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యంతో త్వరలోనే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్'ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరిచిపోవద్దని, సమాజానికి తిరిగి ఇవ్వడం కృతజ్ఞతతో కూడిన బాధ్యత అని అన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రశ్నించే అవకాశాన్ని పొందగలమన్నారు. జేఎన్టీయూహెచ్ లో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫండింగ్, రీసెర్చ్ క్లస్టర్స్, ఇంటర్నేషనల్ మెంటార్ షిప్ నెట్ వర్క్, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సిల్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను కోరారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువ ఇంజనీర్ల ఆలోచన విధానం మారాలని, ఉద్యోగార్థిగా కాకుండా పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని మార్గనిర్దేశం చేశారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ప్రాక్టికల్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు, రెక్టార్ డా.కె.విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మోత రోహిత్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు



# రగులుతున్న అమరావతి

విజయవాడ, నవంబర్ 22, రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులు ఒక కమిటీగా ఏర్పడి ఈ మధ్యనే గుంటూరులో ఒక సమావేశం నిర్వహించారు. వారి మాటల్లో రాజధాని కోసం భూములు ఇచ్చి అధికారులతో మాటలు పడాల్సిన కర్మ పట్టిందే అన్న బాధ ఎక్కువగా కనిపించింది. చంద్రబాబుపై నమ్మకంతో 29 గ్రామాల ప్రజలు భూములు ఇస్తే తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం నత్త నడకన పనిచేస్తోంది అనేది వారి ప్రధాన ఆరోపణ. ముఖ్యంగా సిఆర్డిఏ అధికారులు కలవడానికి నానా అగుచాట్లు పడవలసి వస్తుందని అధికారులు ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు. నిజానికి 2019-24 మధ్య కాలంలో అమరావతిని పూర్తిగా పక్కన పెట్టేసిన జగన్ ప్రభుత్వంపై మొట్టమొదట ఉద్యమాలు చేసింది తామే అని దాని ఫలితంగా 2024 ఎన్నికల్లో కూటమి పెద్ద విజయం సాధించింది అనీ అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. అమరావతి రైతులు వినిపిస్తున్న ప్రధాన సమస్యలు ఇవి

1) గ్రామ కంఠం సమస్య-గెజిట్ నోటిఫికేషన్ ఆలస్యం

ప్రధానంగా అమరావతి రైతులు ఎదుర్కొంటున్న సమస్య అసలు రాజధాని బౌండరీస్ ఎక్కడని. ఇంతవరకు అమరావతి గెజిట్ నోటిఫికేషన్ రాకపోవడంతో రాజధాని ఎల్లలపై సందిగ్ధత అలాగే కొనసాగుతుంది. అదిగాక గ్రామ కంఠాల సమస్య అలాగే నిలిచిపోయింది. నిజానికి ప్రభుత్వం, అధికారులు దృష్టి పెడితే పది పదిహేను రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించవచ్చు. కానీ కూటమి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఇప్పటికి సమస్య అలాగే ఉంది.

2) మహిళల్ని, చిన్న రైతులని అవమానిస్తున్నారు

అఖీఅం అధికారులు మహిళలు, చిన్నకారు రైతులతో మాట్లాడే విధానం అసలు బాలేదని రాజధాని కోసం భూములు ఇచ్చి ఉద్యమాలు చేసిన తమతో వారి వ్యవహార శైలి ఏమాత్రం బాగుండడం లేదనేది వారి ఆరోపణ. ముఖ్యమంత్రి చంద్రబాబుపై తమకు వ్యతిరేకత లేదని కానీ కింద ఉన్న నాయకులు అధికారులు తమ సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు.

3) భూములు ఇవ్వని పొలాల్లో ఇచ్చిన వారికి ప్లాట్లు

అమరావతికి 29 గ్రామాల ప్రజలు భూములు ఇవ్వగా ఆయా గ్రామాల్లో ఇంకా కొన్ని పొలాల భూ సమీకరణ జరగాల్సి ఉంది. భూములు ఇచ్చిన రైతులకు ఇంకా రిటర్నబుల్ ఫ్లాట్స్ ఇచ్చే విషయంలో పనులు నత్త నడకన సాగుతున్నాయి. అంతేకాకుండా ఇంకా భూములు ఇవ్వని 1250 ఎకరాల్లో రోడ్లు వేయడం కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. దానితో అక్కడ రైతులు కూడా ఆందోళన చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా గజిబిజిగా తయారైంది.

4) ఇప్పటికీ అమరావతి రైతులపై కేసులు అలానే ఉన్నాయి అలానే ఉన్నాయి

2019-24 మధ్య కాలంలో జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అమరావతి రైతుల ఏంఅ నాయకులపై నమోదు చేసిన కేసులు ఇప్పటికే అలాగే ఉన్నాయి. వీలైనంత త్వరగా తొలగించాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిపోయినా ఎన్నికల్లో ఇచ్చిన ఆ హామీ అలాగే ఉండిపోయింది. ప్రభుత్వం వచ్చిన కొత్తలో మున్సిపల్ మంత్రి నారాయణ కలిసి అమరావతి జేఏసీ 14 సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. అయితే వాటిలో నెరవేరింది మాత్రం కేవలం ఒక్కటే.

అది రైతులు ఇచ్చిన భూములకు ఏడాది పొడవునా ఇచ్చే కౌలు. అలాగే అమరావతిలో ఉన్న అసైండ్ భూములకు సంబంధించి ఇచ్చే నష్ట పరిహారంపై ఇప్పట్లో ఏమి తేల్చలేదని స్పష్టత రైతులకు ఇచ్చేసింది ప్రభుత్వం. మిగిలిన 12 సమస్యలపై ప్రభుత్వం గానీ సిఆర్డిఏ అధికారులు కానీ ఏమి తేల్చకుండా ఉండడం వల్ల రైతుల నుంచి జేఏసీ నాయకులు పలు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. ఈ నెలాఖరున మరోసారి సమావేశమై తమ తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని అమరావతి రైతుల ఏంఅ చెబుతోంది.

# విశాఖలో స్థలాల కోసం అన్వేషణ

విశాఖపట్టణం, నవంబర్ 22, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం.. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ మేరకు వివిధ కంపెనీలతో 613 ఎంవోయూలు కుదుర్చుకుంది. అందులో విశాఖ కేంద్రంగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రూ. లక్ష కోట్ల విలువగల 99 ఒప్పందాలు ఉన్నాయి. పెట్టుబడులు పెట్టడానికి ముందుకువచ్చిన కంపెనీలు.. పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు భూములు సిద్ధం చేసి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది.తమది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమంటూ దూసుకెళ్తోంది కూటమి ప్రభుత్వం. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆ మేరకు పెట్టుబడులు రాబట్టడంలో విజయం సాధించింది. ఈ సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 613 ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇందులో విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న సంస్థలకు సంబంధించి 99 ఒప్పందాలు ఉన్నాయి. వీటి ద్వారా రూ. 98,917 కోట్లు పెట్టుబడులు రానున్నాయి. అయితే కేవలం అవగాహన ఒప్పందాలతోనే సరిపెట్టకుండా.. వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చేలా చర్యలు ప్రారంభించింది.విశాఖలో ఏర్పాటయ్యే పరిశ్రమలకు సంబంధించి కుదిరిన ఎంవోయూలను అమలు చేసేలా ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ మేరకు ఇప్పటికే కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ) సూచనల మేరకు.. ఆయా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్తు కనెక్షన్, నీటి సదుపాయాల కల్పన, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు తర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు గురువారం జరిగిన మీడియా సమావేశంలో కలెక్టర్ వెల్లడించారు.పరిశ్రమల ఏర్పాటు కోసం 500 నుంచి 600 ఎకరాల భూములు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటికి అదనంగా 1200 ఎకరాలను విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( వీఎంఆర్‌డీఏ) ద్వారా సమీకరించేందుకు ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందాల్లో.. అధిక శాతం ఐటీ, టూరిజం, డేటా సెంటర్లకు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. ఇందులో 7 ఐటీ సంస్థలకు ఇప్పటికే భూమి పూజ కార్యక్రమాలు పూర్తి అయినట్లు వెల్లడించారు. కాగా, ఈ మొత్తం పెట్టుబడులు పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చితే.. 2,58,089 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు.మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సుకు 60 దేశాల నుంచి 4,975 మంది ప్రతినిధులు వచ్చారు. వీరిలో అంతర్జాతీయ ప్రతినిధులు 640 మంది ఉండగా, దేశీయ ప్రతినిధులు 1135 మంది ఉన్నారు. 185 మంది దౌత్యవేత్తలతో పాటు ఎంవోయూల భాగస్వాములు 1,575 మంది సదస్సుకు హాజరయ్యారు. రెండ్రోజుల సదస్సులో 41 సెషన్లు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 24 ద్వైపాక్షిక సమావేశాల్లో, 16 వ్యాపార సమావేశాల్లో పాల్గొన్నారు.

# లోకల్ బాడీస్.. బాయ్ కాట్...

# వైసీపీ వ్యూహం...

విజయవాడ, నవంబర్ 22, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబడుతుందా? అసలు నిలబడగలదా? కూటమి దూకుడును తట్టుకోగలదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. 2021లో స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరిగాయో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టంగా తెలుసు. ఒకవైపు వలంటీర్ల ఒత్తిడి, మరోవైపు వ్యవస్థల మద్దతు, కనీసం టిడిపి నేతలకు నామినేషన్ వేసే ఛాన్స్ కూడా ఇవ్వలేదు. జిల్లా పరిషత్తులు ఏకంగా ఏకగ్రీవం అయ్యాయి. ఎంపీటీసీ స్థానాల్లో పోటీ లేకుండా పోయింది. పోలింగ్ బూత్ లకు వెళ్లి మరి ఓట్లు వేసుకున్న చరిత్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది. అటువంటి పార్టీ ఇప్పుడు ప్రతిపక్షంలోకి మారింది. అధికారపక్షంగా తాము చేసిన వ్యవహారం తెలియంది కాదు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాదాపు పాల్గొనక పోవచ్చు.2019లో గెలిచింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తరువాత అన్ని రకాల ఎన్నికల్లోనూ ఆ పార్టీదే హవా. అంతకుముందు 2006, 2013లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రత్యర్థులకు అప్పట్లో అవకాశం ఉండేది. 2006లో టిడిపి గణనీయమైన స్థానిక సంస్థలను సొంతం చేసుకుంది. 2013లో సైతం సత్తా చాటింది. కానీ 2021 లో మాత్రం తెలుగుదేశం పార్టీ కనీసం నామినేషన్లు కూడా వేయలేకపోయింది. అంతలా సాగింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా. తొలుత సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. 80% వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది. భయపెట్టి మరి పంచాయితీలను కైవసం చేసుకున్న సందర్భం వచ్చింది. అదే దూకుడుతో మున్సిపల్ ఎన్నికల్లో కూడా తన ప్రభావం చూపింది. కనీసం రాజకీయ ప్రత్యర్థులు నామినేషన్లు వేయకుండా చేసింది. నగరాలతో పాటు పట్టణాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వశం అయ్యాయి. చివరకు మండల పరిషత్తులతోపాటు జిల్లా పరిషత్తులు సైతం ఏకపక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకుంది. అయితే ఇంతలా చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో అతి దారుణంగా ఓడిపోయింది.అయితే పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కలేదు. దానికి వైసీపీ చెబుతున్న కారణం అధికార పార్టీ అంతులేని అధికార దుర్వినియోగం. మరి అంతకుముందు వైసీపీ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రస్తావిస్తే మాత్రం.. అదంతా ప్రజాస్వామ్య యుతంగా జరిగినట్లు చెబుతోంది. నువ్వు నేర్పిన విద్య నీరజాక్ష అన్నట్టు.. కచ్చితంగా అప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పు చేసి ఉంటే.. పులివెందుల ఉప ఎన్నికల్లో సైతం టిడిపి కూటమి ప్రభుత్వం తప్పు చేసినట్టే. అధికార పార్టీ తన ప్రభావం చూపినట్టే. దానిని పసిగడితే మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తుంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# రామారెడ్డి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

కామారెడ్డి రామారెడ్డి పోలీసు స్టేషన్ ముందు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులపై దాడికి యత్నించిన గ్రామస్తులు ప్రయత్నించారు. ఓ కేసు విషయంలో మద్దికుంట గ్రామానికి చెందిన యువకుడిని అరెస్టు చేయడానికి ఆంధ్ర పోలీసులు వచ్చారు. యువకుడిని అరెస్టు చేయకుండా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఆంధ్ర పోలీసులపై ప్రతిఘటించారు. దాంతో ఆంధ్ర పోలీసులు రామారెడ్డి పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. ఈ ననేపథ్యంలో గ్రామస్తులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది.

# వన్ టైమ్ ఎంపీగానే గోరంట్ల

అనంతపురం, నవంబర్ 22, మాజీ పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ కు ఈసారి కూడా వైసీపీలో టిక్కెట్ దొరకడం కష్టమే. ఆయన అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటి నామినేటెడ్ పోస్టు ఇస్తారేమో కానీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం మాత్రం ఇక దొరకదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఆయన వరసగా అనేక వివాదాలలో కూరుకున్నందున, పార్టీకి ఇబ్బందికరంగా మారినందున ఆయనకు ఎక్కడా అసెంబ్లీ, పార్లమెంటు టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని తెలిసింది. గోరంట్ల మాధవ్ కు కూడా ఇటీవల కాలంలో చూచాయగా ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం చెప్పినట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. పోలీస్ శాఖలో సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా, పోలీస్ అధికారుల సంఘం నేతగా ఉండి, ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్ హిందూపురంలో బీసీలకు టిక్కెట్ ఇవ్వాలనుకుంటున్న జగన్ కు గోరంట్ల మంచి ఛాయిస్ గా కనిపించారు. దీంతో ఆయనకు ఈ ఎన్నికల్లో హిందూపురం పార్లమెంటు టిక్కెట్ దక్కింది. అన్నీ కలిసొచ్చి విజయం సాధించారు. గెలిచిన తర్వాత అనేక వివాదాల్లో చిక్కుకున్నారు. పార్లమెంటు సభ్యుడిగా మంచి పేరు తెచ్చుకున్నా వ్యక్తిగత విషయాలతో ఆయన ఇబ్బంది పడ్డారు. పార్టీని కూడా ఇబ్బందుల్లోకి నెట్టారు. సామాజికవర్గం కోటాలో తనకు సీటు దక్కుతుందని ఇన్నాళ్లు భావించిన గోరంట్ల మాధవ్ కు మాత్రం ఇక ఆశ నెరవేరనట్లేనని అనుకోవాలి... వైసీపీకి నమ్మకమైన నేతగా గోరంట్ల మాధవ్ ఉన్నప్పటికీ ఆయన పత్తికొండ, రాప్తాడు నియోజకవర్గాలపై కన్నేశారు. కానీ అక్కడ అప్పటికే వైసీపీకి చెందిన బలమైన నేతలున్న కారణంగా వచ్చే ఎన్నికల్లోనూ ఎక్కడా గోరంట్ల మాధవ్ కు సీటు దక్కే అవకాశాలు లేవు. తమ నియోజకవర్గాల్లో వేలు పెడుతున్నారంటూ అక్కడి నేతలు గోరంట్ల మాధవ్ పై వైసీపీ నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో వైసీపీ కి చెందిన ముఖ్య నాయకుడు ద్వారా జగన్ గోరంట్లకు సమాచారం పంపారని, ఆ నియోజకవర్గాల్లో వేలు పెట్టవద్దని సూచించినట్లు తెలిసింది. వైసీపీ అధికారంలోకి వస్తే నామినేట్ పదవి మాత్రం ఖచ్చితంగా దక్కుతుంది. అందుకే గోరంట్ల మాధవ్ ఇటీవల కాలంలో సైలెంట్ గా ఉన్నారు.

# పిలిచి పదవి ఇస్తామన్నా వద్దంటున్నారా

విజయవాడ, నవంబర్ 22, తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా ఉన్న దేవినేని ఉమామహేశ్వరరావును రాజ్యసభకు పంపడంపై పార్టీలో చర్చ జరుగుతుంది. మరో ఆరు నెలలో రాజ్యసభ స్థానాలు ఆంధ్రప్రదేశ్ లో ఖాళీ అవుతున్నాయి. ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలను దక్కించుకుంటే ఆరేళ్ల పాటు పదవికి ఢోకా ఉండదు. అనేక మంది సీనియర్ నేతలు రాజ్యసభ రేసులో ఉన్నారు. అయితే దేవినేని ఉమామహేశ్వరరావుకు పెద్ద వయసు మించిపోలేదు. ఆయనను రాజ్యసభ కు పంపే కంటే ఎమ్మెల్సీ ఇవ్వడం మంచిదన్న అభిప్రాయం కూడా ఆయన అనుచరుల నుంచి వ్యక్తమవుతుంది. కానీ పార్టీ అగ్రనాయకత్వం ఆలోచనలు ఎలా ఉన్నాయన్న దానిపై ఇంకా క్లారిటీ మాత్రం రాలేదు రాజ్యసభ స్థానానికి వెళ్లారంటే ఇక ప్రత్యక్ష్య రాజకీయాలతో పాటు రాష్ట్ర రాజకీయాలకు కూడా దూరమయినట్లే భావించాల్సి ఉంటుంది. ప్రజలతో నేరుగా సంబంధం లేని పోస్టు కావడంతో దానిపై దేవినేని ఉమ లాంటి వ్యక్తులు అంతగా ఆసక్తి చూపరు. దేవినేని ఉమామహేశ్వరరావు రాజకీయమంతా టీడీపీలోనే కొనసాగుతుంది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1999 లో ఆయన నందిగామ నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2004లోనూ ఆయన నందిగామ నుంచి ఎన్నికయ్యారు. తర్వాత నందిగామ నియోజకవర్గం రిజర్వ్‌డ్ కావడంతో పార్టీ అధినాయకత్వం సూచన మేరకు మైలవరానికి షిఫ్ట్ అయ్యారు. 2009, 2014 ఎన్నికల్లో దేవినేని ఉమ మైలవరం నుంచి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో మాత్రం తొలిసారి ఓటమి పాలయ్యారు దేవినేని ఉమ వ్యవహారంలో అధినాయకత్వం ఆలోచన ఎలా ఉందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. ఉమ ఇక్కడుంటే మళ్లీ కృష్ణా జిల్లా రాజకీయాల్లో గ్రూపు తగాదాలు ఎక్కువవుతాయన్న వాదనలను కూడా పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకునే అవకాశముంది. అదే సమయంలో దేవినేని ఉమను రాజ్యసభకు పంపాలంటే సామాజికవర్గం కూడా కొంత అడ్డంకి గా మారుతుంది. ఈ నేపథ్యంలో దేవినేని ఉమకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిఇక్కడే కొనసాగిస్తారా? లేక వచ్చే ఎన్నికల్లో నందిగామ జనరల్ నియోజకవర్గం అయితే అక్కడి నుంచి పోటీ చేయవచ్చని సర్ది చెబుతారా? అన్నది ఇంకా తేలలేదు. రాజ్యసభ పదవి మాత్రం తనకు వద్దంటే వద్దని మాత్రం దేవినేని ఉమ చెబుతున్నట్లు తెలిసింది. పదవి ఇస్తామని ఎవరూ చెప్పకపోయినా.. తనకు పిలిచి పదవి రాజ్యసభ ఇస్తామన్నావద్దని చెబుతానని దేవినేని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానిస్తున్నారట.

# గూగుల్ డేటా సెంటర్ కోసం అడుగులు

# 60 శాతం సేకరణ పూర్తి

విశాఖపట్టణం, నవంబర్ 22, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రభుత్వం చాలా వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఒప్పందం జరిగిన నెల రోజులు కాక ముందే భూసేకరణ పూర్తి చేస్తోంది. డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని భావించే భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం పరిధిలో రైతులతో చర్చిస్తోంది. అన్నదాత డిమాండ్ మేరకు పరిహారం పెంచింది. అందుకే దాదాపు 60శాతానికిపైగా రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మిగిలిన వారిని కూడా ఒప్పించేందుకు ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే భూములు ఇచ్చిన రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనుంది ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే ఎలాంటి అడ్డంకులు లేకుండా గూగుల్ డేటా సెంటర్‌ను వీలైనంత త్వరగా గ్రౌండింగ్ చేసేందుకు వేగంగా చర్యలు చేపడుతోంది. అన్నింటి కంటే ముఖ్యమైన భూసేకరణ ముమ్మరంగా చేస్తోంది. తుర్లవాడలో మూడు వందల ఎకరాలకుపైగా గూగుల్ సంస్థకు ఇవ్వబోతోంది. ఈ ప్రక్రియను సాఫీగా సాగేందుకు రైతులు డిమాండ్‌ల పరిష్కారానికి చర్యలు చేపట్టింది. వారు చెప్పినట్టుగా పరిహారం పెంచుతోంది. వారు చెప్పిన ఇతర విషయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని చెబుతోంది. ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి ప్రభుత్వం భూములు సేకరిస్తోంది. తర్వాత ఏపీఐఐసీ నుంచి గూగుల్‌కు భూములు కేటాయిస్తారు. ఇప్పటి వరకు సేకరణ గుర్తించిన భూముల్లో 204 ఎకరాల వరకు డీపట్టా, రికార్డుల్లోకి చేరని శివాయ్ జమేదార్ భూములు ఉన్నాయి. ఇందులో డీ పట్టా భూములకు ఇరవై లక్షల పరిహారం అందజేస్తారు. రికార్డుల్లో లేని భూములకు పది లక్షల పరిహారం ఇస్తారు. వీటితోపాటు పట్టాలు ఉన్న రైతులకు ఇరవై సెంట్ల భూమిని, మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని కూడా అదే ప్రాంతంలో కేటాయించేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. ఇంటి కోసం ఇచ్చే స్థలాన్ని ఐదు సెంట్లు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఆలోచన చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే భూములు ఇచ్చేందుకు అంగీకరించి పత్రాలు అందజేసిన రైతులకు శనివారం నుంచి జమ చేయనుంది ప్రభుత్వం. మిగతా రైతులను ఒప్పించేందుకు గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులతో కలిసి తర్లువాలో పర్యటించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంకా వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. గతంలో ప్రభుత్వానికి ఇచ్చిన భూములకు పరిహారం పెంచాలని కూడా స్థానిక రైతులు డిమాండ్ చేశారు. వాటి గురించి కూడా ఆలోచిస్తామని గంటా మాట ఇచ్చారు. ఈ సందర్భంగా కొందరు దళారులు వచ్చి తమ భూములను భారీ రేటుకు కొంటామని చెబుతున్నారని అన్నారు. గతంలో కూడా చాలా మంది తమకు తెలియకుండానే తమ భూములు కాజేశారని వాపోయారు. వాటికి సంబంధించిన కేసులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఏదైనా అనుమానం ఉంటే అధికారులతో మాట్లాడాలని గంటా చెప్పారు. మాయగాళ్ల సమాచారం పోలీసులకు ఇవ్వాలని, వారి పని ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు.

ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఏపీ ప్రభుత్వం దాదాపు 300 ఎకరాలకు పైగా భూమి కేటాయిస్తామని చెప్పడంతో పాటు డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి చట్టం మార్చి కొన్ని రకాల మినహాయింపులు కూడా ఇచ్చారు. దీంతో ఏపీ వైపు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. దేశంలోనే ఇది చర్చకు దారి తీసింది. టిడిపి కూటమి పాలన పట్ల ప్రజల సంతృప్తి చెందేలా ఉండడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడని అంశంగా మారింది. ఈ తరుణంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన భూ సేకరణకు అనేక రూపాల్లో అవాంతరాలు ఎదురయ్యాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా తీసుకోవడంతో.. రైతుల డిమాండ్లను సైతం పరిగణలోకి తీసుకున్నారు. పరిహారం విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవడంతో రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం విశేషం.భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం మండలం తర్లువాడలో దాదాపు 300 ఎకరాలకు పైగా భూమిని గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆశించిన స్థాయిలో పరిహారం ఇవ్వడం లేదని.. పునరావాస చర్యలు చేపట్టడం లేదని రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో కలుగజేసుకుంది. రైతుల్లో ఒక రకమైన అపోహలు సృష్టించేలా చేసింది. అయితే స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు నిర్వాసితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం సైతం భూమి కోల్పోయిన రైతుల విషయంలో కొన్ని రకాల పరిహారాలను పెంచింది. వారికి అన్ని విధాల అండగా ఉంటామని చెప్పడంతో దాదాపు 60 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం విశేషం. మిగతావారు సైతం భూములు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు.ఎకరా భూమి ఇచ్చిన వారికి.. 80 సెంట్లు సంబంధించిన పరిహారం? మిగతా 20 సెంట్లు కు సంబంధించి వేరేచోట భూమి కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. భూమి కోల్పోయిన ప్రతి రైతుకు మూడు సెంట్లు ఇంటి స్థలం చొప్పున వేరే చోట భూమి కేటాయించింది ప్రభుత్వం. పైగా భూముల విలువను పెంచుతూ.. ప్రతి ఎకరాకు 20 లక్షల వరకు పరిహారం పెంచుతూ నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. అయితే ఇప్పటివరకు అడ్డంకులు సృష్టించిన వైసీపీ చోటా నాయకులు సైతం ఈ పరిహారం పెంచడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛందంగా భూములు వదులుకునేందుకు సిద్ధపడుతున్నారు. వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేసి గూగుల్ డేటా సెంటర్కు ఆ భూమిని అప్పగిస్తే.. కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది సదరు సంస్థ.గూగుల్ డేటా సెంటర్ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొంచెం అతిగా వ్యవహరించింది. దాని ద్వారా ఎటువంటి ఉద్యోగాలు రావని.. రాష్ట్రానికి కూడా ఆదాయం రాదని ప్రచారం చేయడం ప్రారంభించారు. అయితే ఆలస్యంగా స్పందించారు అధినేత జగన్మోహన్ రెడ్డి. పార్టీ శ్రేణులకు భిన్నంగా మాట్లాడారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఎంతో అభివృద్ధి ఉంటుందని.. అనుబంధ సంస్థలు పెద్ద ఎత్తున తరలివస్తాయని చెప్పుకొచ్చారు. అప్పటినుంచి వైసిపి నేతలు సైలెంట్ గా ఉండగా.. ఏకంగా వైసీపీకి చెందిన ఎంపీపీ కుటుంబం సైతం పెద్ద ఎత్తున ఆస్తులు వదులుకోవడం విశేషం.

# నక్సల్స్ కొంప ముంచిన అద్దె భవనం

విజయవాడ, నవంబర్ 22, విజయవాడనగరంలో పట్టుబడ్డారు 27 మంది మావోయిస్టులు. ఇంటెలిజెన్స్ సమాచారంతోనే వారిని పట్టుకున్నట్లు ప్రచారం నడుస్తోంది. కానీ మావోయిస్టులు చేసిన చిన్న తప్పిదం వల్లే వారు పట్టు పడడం విశేషం. చత్తీస్గఢ్ దండకారణ్యంలో భద్రతా బలగాలు దాడులతో పాటు తనిఖీలు ముమ్మరం చేశాయి. ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో సైతం పోలీసుల గాలింపులు అధికంగా ఉంది. ఇటువంటి తరుణంలో ఏపీలో తలదాచుకునేందుకు వచ్చిన మావోయిస్టులకు ఇటీవల ఎదురు దెబ్బ తగిలింది. అల్లూరి సీతారామరాజు జిల్లా సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో 13 మంది మావోయిస్టులు చనిపోయారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో వరుసగా రెండు రోజులపాటు జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు అగ్రనేతలు సైతం చనిపోయారు. అదే సమయంలో విజయవాడ నగరంతో పాటు కాకినాడలో పెద్ద ఎత్తున మావోయిస్టులు పట్టు పడడం విశేషం.విజయవాడ ఆటోనగర్( ప్రాంతంలో మావోయిస్టులు పట్టుబడడం మాత్రం సంచలనం రేగింది. ఆ ప్రాంతంలో ఆటో కార్మికులు అధికం. రవాణా రంగానికి సంబంధించిన లావాదేవీలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఈ క్రమంలో ఆటోనగర్ శివారు ప్రాంతంలోని ఒక భవనంలో ఏకంగా 27 మంది మావోయిస్టులు తలదాచుకున్నారు. అయితే వీరు పట్టు పడడం వెనుక వీరి వైఫల్యం ఉంది. ఆ భారీ భవనంలో కింది వర్షన్ వ్యాపార అవసరాలకు అద్దెకు ఇచ్చారు సదరు యజమాని. పై పోర్షన్ అంతా ఓపెన్ హాల్. గత కొద్ది నెలలుగా ఆ హాల్ ఖాళీగా ఉంది. ఈ క్రమంలో అక్కడ హాల్ ను అద్దెకు తీసుకున్నారు కొంతమంది. ఏకంగా లక్ష రూపాయలకు అద్దెకు తీసుకోవడం ఆ ప్రాంతంలో చర్చకు దారి తీసింది. కొద్ది నెలలుగా ఖాళీగా ఉన్న ఆ భవనం ఏకంగా లక్షలు అద్దెకు వెళ్లడంతో స్థానికులు చర్చించుకోవడం ప్రారంభించారు. ఆ నోటా ఈ నోటా విన్న పోలీసులు దీనిపై దృష్టి పెట్టారు.అయితే మావోయిస్టులు అంత ఈజీగా ఎలా ఆలోచించారో తెలియడం లేదు. ఎందుకంటే ఒకే భవనంలో అంతమంది అద్దెకు దిగితే కచ్చితంగా అనుమానం వస్తుంది. ఆపై ఒకే భవనంలో 27 మంది దిగితే అసాంఘిక కార్యకలాపాల విషయంలో అనుమానం వస్తుంది. ఆపై లక్ష రూపాయల అద్దెకు దిగడం అంటే దీని వెనుక ఏదో ఒకటి ఉందన్న అనుమానం వెంటాడుతుంది. పోలీసులు సైతం ఆ అనుమానంతోనే కూపీ లా గారు. మావోయిస్టులు అన్న విషయాన్ని తెలుసుకున్నారు. ఆ భవనాన్ని చుట్టుముట్టి చాలా తేలిగ్గా 27 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకోగలిగారు.

# గ్లోబల్ సిటీగా హైదరాబాద్

హైదరాబాద్, నవంబర్ 22,ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల జాబితా 2025-26 ప్రకారం, లండన్ ఈసారి కూడా ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఈ జాబితాలో న్యూయార్క్ రెండో స్థానంలో ఉంది. వాస్తవానికి, ప్రతి సంవత్సరం ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల జాబితాను తయారు చేస్తారు,

ఇందులో నివసించడానికి, తిరగడానికి, పని చేయడానికి ఏ నగరం ఉత్తమమో చూస్తారు. ఈ నివేదికను రెజోనెన్స్ కన్సల్టెన్సీ ఒ ఇప్సోస్ తయారు చేసింది. ఇందులో 10 లక్షలకుపైగా జనాభా కలిగిన 270 కంటే ఎక్కువ నగరాలను మూల్యాంకనం చేస్తారు. దీని తరువాత, ప్లేస్ పవర్ స్కోర్ ఆధారంగా, ప్రపంచంలోని అత్యుత్తమ నగరం ఏంటో తెలుస్తుంది. ఒక నగరాన్ని మంచిది లేదా అత్యుత్తమమైనదిగా ప్రకటించడానికి, దానిని అనేక విధాలుగా పరీక్షిస్తారు. ఈ పాయింట్లలో నగర జీవనశైలి, భద్రత, ఉపాధి అవకాశాలు, విద్య, సంస్కృతి, ఆర్థిక బలం, పర్యావరణం వంటివి ఉన్నాయి. ఈ అన్ని అంశాలను కలిపి ఏ నగరం ఇతరులకన్నా ముందుందో నిర్ణయిస్తారు.ఈ పాయింట్లలో, నగరాన్ని జీవించే సామర్థ్యం ఆధారంగా కూడా చూస్తారు.

ఈ పారామీటర్‌లో, నగరం రోజువారీ సౌకర్యాలు, పరిశుభ్రత, ట్రాఫిక్, ఆరోగ్య సేవలు, జీవనశైలి ఖర్చు, మౌలిక సదుపాయాలను కూడా చూస్తారు. ఏదైనా నగరం ఈ అన్ని విషయాల్లో మెరుగ్గా ఉంటే, దాని జీవనయోగ్యత స్కోరు కూడా ఎక్కువగా ఉంటుంది. దీనితోపాటు, జీవించే సామర్థ్యం, ఒక నగరంలో సౌకర్యాలు ఉండటం మాత్రమే సరిపోదు. అక్కడ వాతావరణం ఎలా ఉందో కూడా ముఖ్యం. ఈ విభాగంలో సంస్కృతి, వినోదం, సామాజిక వాతావరణం, నైట్‌లైఫ్, ప్రజల సంతృప్తిని చూస్తారు. ఏ నగరాల్లోనైతే శక్తి , సంస్కృతి ఎక్కువగా ఉంటాయో, అవి ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉంటాయి.ఏదైనా నగరం అసలు బలం దాని ఆర్థిక పరిస్థితి ద్వారా గుర్తిస్తారు. ఉపాధి అవకాశాలు, విద్య స్థాయి, స్టార్టప్‌లు, సంస్కృతి, సాంకేతికత, ఆదాయ మార్గాలు అన్నీ దాని శ్రేయస్సులో భాగం. ఆర్థిక అవకాశాలు ఎక్కువగా ఉన్న నగరాలు ప్రపంచవ్యాప్తంగా మరింత ఆకర్షణీయంగా పరిగణిస్తారు.ఇటీవల విడుదలైన ఈ నివేదికలో లండన్ వరుసగా 11 సార్లు ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా నిలిచింది. దీని తరువాత న్యూయార్క్, పారిస్, టోక్యో, మాడ్రిడ్, సింగపూర్, రోమ్, దుబాయ్ వంటి నగరాలు టాప్ 10లో ఉన్నాయి. భారతదేశం నుంచి కేవలం నాలుగు నగరాలు మాత్రమే ఈ నివేదికలో చేరాయి. ఈ భారతీయ నగరాల్లో బెంగళూరు, ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ 82వ స్థానంలో ఉంటే బెంగళూరు 29వ స్థానంలో ఉంది. ముంబై 40వ ర్యాంకు, ఢిల్లీ 54వ ర్యాంకు సాధించాయి.

# మూడు దశల్లో పంచాయితీ ఎన్నికలు

హైదరాబాద్, నవంబర్ 22, తెలంగాణలో పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దశలుగా జరిగే అవకాశం ఉంది. నోటిఫికేషన్ ఈ నెలా 26 లేదా 27న ప్రకటించనున్నారు. పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు ఫ్రీజ్ కావడంతో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. బీసీ రిజర్వేషన్ల వివాదం కారణం ఇప్పటి వరకూ ఆలస్యం అవుతూ వస్తున్నాయి. మొదటి దశ (డిసెంబర్ 11)లో 4,000కు పైగా గ్రామ పంచాయతీలు, 100 ఓఖుఅలు కవర్ అవుతాయి. రెండవ దశ (డిసెంబర్ 14)లో మరో 4,000 పంచాయతీలు, మూడవ దశ (డిసెంబర్ 17)లో మిగిలిన 4,769 పంచాయతీల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మొత్తంగా 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు 1.67 కోట్ల మంది ఓటర్లు అర్హులు, 1 లక్షకు పైగా అభ్యర్థులు పోటీ పడవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు 2020 అక్టోబర్‌లో జరగాల్సినప్పటికీ, ఃఅ రిజర్వేషన్ వివాదాలోత ఆలస్యమయ్యాయి. ఆర్టికల్ 243ఇ ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు జరపాల్సినప్పటికీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం పట్టుదల చూపింది. అయితే హైకోర్టు జూన్ 2025లో “సెప్టెంబర్ 30 వరకు పూర్తి చేయాలి” అని ఆదేశించింది. అయితే, ఃఅ కమిషన్ నివేదికలు, 42% ఃఅ కోటా వివాదాలు, సెప్టెంబర్ 2025లో ప్రకటించిన పాత షెడ్యూల్ పై హైకోర్టు స్టే ఇచ్చింది. తాజా క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి “గ్రామ పంచాయతీలు మాత్రమే డిసెంబర్‌లో జరుగుతాయి, ఓఖుఅ/జిఖుఅలు కోర్టు తీర్పు తర్వాత” నిర్వహించాలని నిర్ణయించారు. పంచాయతీలకు రావాల్సిన మూడువేలకోట్ల నిధులు ఆగిపోకుండా పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని అనుకుంటున్నారు. ప్రజాపాలన వారోత్సవాలు తొమ్మిదో తేదీతో పూర్తవుతాయి. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరిగేలా షెడ్యూల్ ఖరారు చేయనున్నారు.

మార్చిలోను పూర్తికాకపోతే 4 వేల కోట్ల నష్టం

: తెలంగాణ ప్రభుత్వం రాజకీయ కారణాలతో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోతూండటంతో ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. ఇప్పటికే గ్రామాల్లో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడం వల్ల రాష్ట్ర పంచాయతీ రాజ్ సంస్థలకు రూ.3,000 కోట్లకు పైగా కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు ‘ల్యాప్స్’ అయ్యే ప్రమాదంలో పడ్డాయి. 2021-26 కాలానికి 15వ ఫైనాన్స్ కమిషన్ కేటాయించిన చేసిన రూ.7,201 కోట్లలో భాగంగా, 2024-25కి రూ.1,514 కోట్లు ఇప్పటికే ‘ఫ్రీజ్’ అయ్యాయని అధికారవర్గాలు చెబుతున్నాయి. ప్రజలు ఎన్నుకున్న పాలకవర్గాలు ఉన్న పంచాయతీలకే నిధులు జమ చేస్తారు. ప్రస్తుతం పంచాయతీల కాలపరిమితి ముగిసి ఏడాదిన్నర దాటిపోయింది. స్పెషలాఫీసర్ల పాలనలోనే ఉన్నాయి. నిధుల సమస్య ఉండటంతో గ్రామీణ అభివృద్ధి ప్రణాళికలు, శానిటేషన్, రోడ్లు, ఇతర పనులన్నీ పెండింగ్‌లో పడ్డాయి. బీసీ రిజర్వేషన్ల సుడిగండంలో స్థానిక ఎన్నికలు చిక్కుకోవడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. చివరికి పాత రిజర్వేషన్లతోనే డిసెంబర్ లో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఏ కారణం చేతనైనా.. ఎన్నికలు నిర్వహించలేకపోతే.. రూ. మూడు వేల కోట్లు ల్యాప్స్ అయిపోతాయి.ఫైనాన్స్ కమిషన్ నిధులు ‘ఎలక్టెడ్ బాడీలు’ ఉండాలని కండిషన్. దీంతో, రూ.1,000 కోట్లు ఫ్రీజ్ అయ్యాయి. ఫిబ్రవరి 2025లో మరో రూ.1,500 కోట్లు ‘హోల్డ్’ అయ్యాయి. ఆగస్టు 2025లో మరో రూ.3,000 కోట్లు ‘రిస్క్’లో పడ్డాయి. పంచాయతీ సెక్రటరీలు తమ జేబులోంచి బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేస్తూ, స్ట్రీట్ లైట్లు రిపేర్ చేస్తున్నారు. మునుపటి సర్పంచెస్‌లకు రూ.700 కోట్లు పెండింగ్ బిల్లులు, సెక్రటరీలకు రూ.383 కోట్లు ? మొత్తం రూ.1,083 కోట్లు పెండింగ్ ఉన్నాయి. రాష్ట్రంలో 12,769 పంచాయతీలు ‘స్పెషల్ ఆఫీసర్ల’ పాలనలో ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో సుప్రీంకోర్టు ఆదేశాలతో 28 శాతానికే రిజర్వేషన్లు పరిమితం చేసి ఎన్నికలు నిర్వహించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, 42 శాతం బీసీ కోటా ప్రకటించింది. జీవోలు, ఆర్డినెన్స్ విడుదల చేశారు. కానీ అవేమీ న్యాయపరిశీలనలో నిలబడటం లేదుదు. మార్చి 2026కల్లా ఎన్నికలు జరిగకపోతే, 2025-26కి అలాట్ చేసిన రూ.3,000 కోట్లు ల్యాప్స్ అవుతాయని క్యాబినెట్ తాజాగా ఆందోళన వ్యక్తం చేసింది. పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించి.. ఎంపీటీసీ, జెడ్పీటీసీలు, మున్సిపాలిటీలు ‘పోస్ట్‌పోన్’ చేస్తామని చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో గెలుపు ఊపులో ఎన్నికలు నిర్వహించి ఉంటే కాంగ్రెస్ పార్టీకి కూడా రాజకీయంగా లాభం కలిగి ఉండేది. కానీ బీసీ రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తామని పట్టుదలకు పోవడం వల్ల ఎన్నికలు ఆలస్యమవుతూ వస్తున్నాయి.

గత ఏడాది నుంచి వచ్చే నెలే ఎన్నికలు అనే ప్రకటనలు కామన్ అయ్యాయి. డిసెంబర్ లో అయినా పూర్తి స్థాయిలో ఎన్నికలు నిర్వహించలేకపోతే.. పంచాయతీలు తీవ్ర ఆర్థిక కష్టాల్లో ఇరుక్కుపోతాయి. అంటే ప్రజలు ఇబ్బంది పడతారు. ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుంది.

# బాయిలర్ పేలి.. 15 మంది మృతి

ఇస్లమాబాద్ పాకిస్థాన్లోని పంజాబ్ ప్రావిన్స్ ఫైసలాబాద్లో గమ్ తయారీ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో సుమారు 15 మంది మృతి చెందినట్లు సమాచారం. మరికొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని వివిధ ఆసుపత్రులకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుంది.

# ఢిల్లీ పేలుళ్ల వెనుక పాక్ కుట్ర...

న్యూఢిల్లీ, నవంబర్ 22, (న్యూస్ పల్స్) నవంబర్ 10, 2025న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద కారుబాబు పేలింది. ఈ ఘటనలో 12 మంది మరణించారు. 20 మంది వరకు గాయపడ్డారు. విచారణ తర్వాత ఇది సాధారణ పేలుడు కాదని, ఆత్మాహుతి దాడి అని నిర్ధారణ అయింది. దీంతో భారత్ ఈ కుట్ర వెనుక ఎవరు ఉన్నారనే కూపీ లాగుతోంది. ఈ క్రమంలో పాకిస్తాన్ హస్తం బయటపడింది. జైస్ ఎ మహ్మద్ సంస్థతో పేలుడు కుట్రదారులకు లింకులు ఉన్నట్లు గుర్తించింది. 2021?22 సంవత్సరాల్లో షాహిన్ షాహిద్ టర్కీకి వెళ్లి జైష్ ఎ మహ్మద్ నాయకులతో సంబంధాలు పెంచుకొని ఆఫ్గానిస్తాన్, పాకిస్తాన్ మార్గాలుగా భారత్‌కు దాడులు సిద్ధం చేసుకున్నారు. ఇది టర్కీ సాయంతో పాకిస్తాన్ కుట్రగా తెలుస్తోంది.ఒకవైపు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో సంబురాల్లో ఉన్న పాకిస్తాన్.. తన కుట్రను బయటపెడుతోంది. తాజాగా పాక్ ఆక్రమిత కశ్మీర్ పీపుల్?? డెమోక్రాటిక్ పార్టీ (పీవోకే) ప్రధానులు చౌరదీ అన్వర్ ఉల్ హాఖ్ దాడులు తమ పనే అని ప్రకటించాడు. ‘మేము కశ్మీర్ లో ఎక్కడైనా దాడులు చేస్తూనే ఉంటాం‘ అని ప్రకటించాడు. గతంలోనే 2025 ఏప్రిల్ 22న పహల్గాం ప్రాంతంలో 26 యాత్రికులు చనిపోవటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. భారత ప్రభుత్వం ఈ దాడులకు సంబంధించి కఠిన చర్యలు తీసుకునే స్పష్టమైన సంకల్పంతో ఉంది. ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే దేశాలపై కూడా కఠిన పాలన చేపడతామని ప్రకటించింది. తద్వారా ఆపరేషన్ సిందూర్ 2.0 ప్రారంభం అయే అవకాశం ఉన్న ప్రచారాలు జోరుగా ఉన్నాయి.పాక్ రక్షణ మంత్రి క్వాజా ఆసిఫ్ యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ పిలుపునిస్తూ వర్ధిల్లుతున్న ఉద్రిక్తతల మధ్య, దేశ భద్రతా శాఖలు అప్రమత్తంగా వ్యవహరించుకుంటున్నాయి. ఆపరేషన్ సిందూర్ 2.0 ఎప్పుడైనా ప్రారంభం కావచ్చని పాకిస్తాన్‌కు అర్థమైంది. ప్రస్తుతం ఆపరేషన్ సిందూర్ హోల్డ్‌లో మాత్రమే ఉంది. 2.0 ప్రారంభిస్తే పాకిస్తాన్ భూమిపై లేకుండా పోతుంది.

# మరో తుఫాన్.. తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు!

ఉపరితల ఆవర్తన ప్రభావంతో రేపు ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశముందని వెల్లడించింది.ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమవాయువ్య దిశగా ప్రయాణిస్తూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడేందుకు అవకాశం ఉందంది. ఈనెల 27-29 వరకు (గురు, శుక్ర, శని వారాల్లో) కోస్తా,రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.వరికోతల నేపథ్యంలో రైతులు ముందుగానే వ్యవసాయ పనుల్లో తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది. పండిన ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలంది. ప్రజలు సమాచారం,అత్యవసర సహాయం కోసం ఏపీఎస్‌డీఎంఏ లోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112,1070, 18004250101 సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. అటు ఇవాళ ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిలాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది.అటు తెలంగాణలో కూడా ఈ నెల 23 నుంచి 25 వరకు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇవాళ, రేపు పొడి వాతావరణం నెలకొంటుందని, రాబోయే 2 రోజుల్లో పలు చోట్ల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 -3 డిగ్రీలు తక్కువగా ఉంటాయని వెల్లడించింది. నేడు ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, సంగారెడ్డి జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 -15 డిగ్రీలు ఉంటాయని తెలిపింది.

# ఇక తెలంగాణలో ఒడిశా ఫార్ములా

హైదరాబాద్, నవంబర్ 22, బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ దక్షిణాదిలో ఉన్న తెలంగాణ రాష్ట్రంపై ఫోకస్ పెంచనుంది. దక్షిణాది రాష్ట్రాల్లో బలహీనంగా ఉండటంతో బీజేపీ తెలంగాణను తమ విజయానికి గేట్ వే గా మార్చుకోవాలని పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయించినట్లు సమాచారం. అందుకోసమే ఇకపై కేంద్ర మంత్రులు తరచూ తెలంగాణలో పర్యటిస్తూ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రానున్న కాలంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కూడా మంజూరయ్యే అవకాశాలున్నాయని బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పడం విశేషం. అంటే ఇక దక్షిణాదిలో కర్ణాటక తర్వాత తెలంగాణను తమ అడ్డాగా చేసుకోవాలని పార్టీ నాయకత్వం భావిస్తుంది. మరో మూడేళ్ల సమయం ఎన్నికలకు ఉండటంతో ఇక నాయకుల పర్యటనలతో తెలంగాణను హోరెత్తించనున్నారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది స్థానాలు రావడంతో ఇక్కడ అధికారంలోకి రావడానికి ఎక్కువ అవకాశాలున్నాయని పార్టీ నాయకత్వం భావిస్తుంది. ఎప్పటి నుంచో తెలంగాణపై బీజేపీ నాయకత్వం నజర్ పెట్టినా మొన్నటి ఎన్నికల్లో కొంత సానుకూల వాతావరణం కనిపించింది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ అత్యధిక అసెంబ్లీ స్థానాలను గతంలో ఎన్నడూ లేని విధంగా కైవసం చేసుకుంది. అయితే ఇక్కడ ఒడిశా ఫార్ములాను బీజేపీ ప్రయోగించే అవకాశాలు లేకపోలేదు. ఒడిశాలోనూ తొలుత అక్కడ కాంగ్రెస్ ను బలహీనపర్చింది. తర్వాత నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజూ జనతాదళ్ ను ఓడించి ఒడిశా రాష్ట్రాన్ని కైవసం చేసుకుంది. అయితే ఇక్కడ ఆ ఫార్ములా రివర్స్ లో చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే రెండుసార్లు అధికారాన్ని పొందిన ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ ను తొలుత బలహీనం చేసిన తర్వాత ఇప్పుడు అధికారంలో ఉన్న జాతీయ పార్టీ కాంగ్రెస్ నుంచి అధికారాన్ని వేరు చేయాలన్న నిర్ణయానికి వచ్చింది. దేశంలో కర్ణాటక, తెలంగాణ వంటి పెద్ద రాష్ట్రాలే కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. వాటిని కూడా తమ చేతికి అందుకోవాలన్న ప్రయత్నంలో భాగంగా కర్ణాటకలో ఈసారి తమదే అధికారం అని నమ్ముతున్న బీజేపీ కేంద్ర నాయకత్వం, తెలంగాణలో మాత్రం పార్టీ నాయకత్వంతో పాటు క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని రకాల వ్యూహాలను సిద్ధం చేస్తుంది. ఒంటరిగానే తెలంగాణలో ఒంటిచేత్తో అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభించిందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

# మిలినీయం సిటీగా గుర్గావ్

న్యూఢిల్లీ,, నవంబర్ 22 భారత్ లో మిలీనియం సిటీగా గుర్గాం మారుతోంది. కార్పొరేట్ క్యాపిటల్‌గా మారింది. సైబర్ సిటీ, ఉద్యోగ్ విహార్‌లో 500+ ఫార్చ్యూన్ 500 కంపెనీలు, ఎ ఫర్ములు, స్టార్టప్‌లు ఫ్లిప్‌కార్ట్, పేటీఎం వంటివి ఉన్నాయి. 2025లో ఉద్యోగాలు 20% పెరిగాయి. ఎకానమిక్ బూస్ట్. హౌసింగ్ బూస్ట్ ను పెంచింది. అందుకే గుర్గాం భారతదేశంలో బిలియనీర్లకు ప్రధాన హాట్‌స్పాట్‌గా మారింది. ఇక్కడి లగ్జరీ రియల్ ఎస్టేట్ బూమ్, ఎ-స్టార్టప్ హబ్ స్థితి, ఢిల్లీకి సమీపత వల్ల హై-నెట్‌వర్త్ ఇండివిజువల్స్, బిలియనీర్లు ఇక్కడే స్థిరపడుతున్నారు.గోల్ఫ్ కోర్స్ రోడ్, ఆఒఈ కామెలియాస్, సెక్టార్ 44, ఆఒఈ సైబర్ సిటీ వంటి ప్రాంతాలు ‘ఉత్తర భారతదేశం బిలియనీర్ల రో’గా పేరుపొందాయి ? ముంబై అల్టామౌంట్ రోడ్ లేదా న్యూయార్క్ బిలియనీర్ల రోతో పోల్చుతున్నారు. ఉమా మ్యాపింగ్, రియల్-టైమ్ వాటర్ మానిటరింగ్ వంటి టెక్ ఇనిషియేటివ్‌లు సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌ను ప్రోత్సహిస్తున్నాయి. ద్వార్కా ఎక్స్‌ప్రెస్‌వే పూర్తి, రాపిడ్ మెట్రో విస్తరణలు, ఢిల్లీ-జైపూర్ హైవేలు ట్రాఫిక్‌ను 30% తగ్గించాయి. సెక్టార్ 90 వంటి ఏరియాలు, సస్టైనబుల్ డిజైన్‌తో గ్రీన్ స్పేసెస్, సైక్లింగ్ ట్రాక్‌లు మారుతున్నాయి.గురుగ్రామ్, వేగవంతమైన అర్బనైజేషన్‌తో భవిష్యత్ రియల్ ఎస్టేట్ హబ్‌గా మారుతోంది. దానికి తగ్గ మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. ఢిల్లీ నుంచి అతి దగ్గర కావడంతో.. ఎక్కడ మంది అక్కడ స్థరపడేందుకు ప్రాధాన్యమిస్తున్నారు. రాబోయే రోజుల్లో ముంబైతో పోటీ పడే అవకాశం ఉంది.

# ఆలయ హుండీలో పాత నోట్లు

సంగారెడ్డి కేతకి సంగమేశ్వర ఆలయ హుండీలో రద్దైన పాత కరెన్సీ ప్రత్యక్షం అయ్యాయి. ఆలయ హుండీ లెక్కింపు చేస్తుండగా పాత నోట్లు బయటపడ్డాయి. 3 వెయ్యి రూపాయల నోట్లు, 23 ఐదు వందల రూపాయల నోట్లను ఆలయ సిబ్బంది గుర్తించారు. 85 రోజుల హుండీ ఆదాయం ఆదాయం 33 లక్షల 66 వేల రూపాయలు వచ్చినట్టు ఆలయ అధికారులు వెల్లడించారు.

# పులివెందుల మాజీ సీఐ శంకరయ్య సర్వీసు నుంచి తొలగింపు....



కడప: పులివెందుల మాజీ సీఐ శంకరయ్యను సర్వీసు నుంచి తొలగిస్తూ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు..... క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆయన్ని తొలగించినట్లు పేర్కొన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబుకు శంకరయ్య లీగల్ నోటీసులు పంపారు. సీఎం తనపై చేసిన ఆరోపణల వల్ల పరువునష్టం వాటిల్లిందని నోటీసుల్లో పేర్కొన్నారు. వివేకా హత్య జరిగిన రోజున శంకరయ్య పులివెందుల సీఐగా ఉన్నారు.

# బీజేపీ ట్రాప్ లో రేవంత్

హైదరాబాద్, నవంబర్ 22, బీజేపీ వేసిన ట్రాప్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పడిపోయినట్లే కనిపిస్తుంది. ఇప్పుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను అరెస్ట్ చేస్తే ఒక రకమైన ఇబ్బంది. చేయకుంటే మరొకరకమైన విమర్శలు. ఇలా ఇప్పటి వరకూ నెపాన్ని బీజేపీపైనే నెడుతూ వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ ఒక రకంగా ఝలక్ ఇచ్చినట్లే కనపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న సమయంలో కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే సింపతీ వర్క్ అవుట్ అయి కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా ఇబ్బందులు తలెత్తే అవకాశముంది. అరెస్ట్ విషయంలో ఏ మాత్రం నాన్చుడు ధోరణితో వ్యవహరించినా బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బీజేపీ నేతలు విమర్శలు చేస్తూ ఎన్నికలకు వెళ్లే అవకాశముంది... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారణకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఇప్పటికే అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. పలుమార్లు కేటీఆర్ ను విచారించారు. ఫార్ములా ఈ కారు రేసు వ్యవహారంలో 54 కోట్ల రూపాయలు చేతులు మారాయన్న ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. అయితే ప్రజాప్రతినిధి కావడంతో కేటీఆర్ విచారణకు అనుమతివ్వాలని అవినీతి నిరోధక శాఖ గవర్నర్ ను కోరింది. నేడు గవర్నర్ కేటీఆర్ విచారణకు అనుమతివ్వడంతో కేటీఆర్ ను విచారించిన తర్వాత ఛార్జిషీట్ దాఖలు చేసే అవకాశముంది. ఫార్ములా ఈ కారు రేసులో త్వరలోనే ప్రాసిక్యూషన్ చేయనున్నారు. గవర్నర్ అనుమతి ఇవ్వలేదంటూ పలు మార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అంటే తప్పిదాన్ని రాజ్ భవన్ పై నెట్టే ప్రయత్నం చేశారు. ఒకరకంగా బీజేపీని కార్నర్ చేసేందుకు ప్రయత్నించారు. గవర్నర్ నుంచి అనుమతి రావడంతో ఏసీబీ ఛార్జిషీట్ దాఖలు చేసి న్యాయస్థానంలో విచారణ చేపట్టాల్సి ఉంది. న్యాయస్థానంలో ఈ కేసును పెట్టి కోర్టు ఆదేశాల మేరకు నడచుకోవాల్సి ఉంటుంది.తాను జైలుకు వెళ్లడానికి సిద్ధమని కేటీఆర్ ఎప్పటి నుంచో ప్రకటిస్తున్నారు. కానీ జైలుకు పంపితే రాజకీయ కక్ష సాధింపు చర్యగా బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లి సానుభూతి పొందే అవకాశముంది. ఈ నేపథ్యంలో గవర్నర్ ఆమోదంతో రేవంత్ ప్రభుత్వం ఒకింత ఇరకాటంలో పడినట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి

# ఎట్టకేలకు రోడ్డుకు మోక్షం

హైదరాబాద్, నవంబర్ 22, తాండూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న గుంతల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. రహదారులు, భవనాల శాఖ అధికారులు ఈ రోడ్డు మరమ్మతులు, పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. మొత్తం 40 కిలోమీటర్ల పొడవునా పనుల కోసం రూ.48.80 కోట్లు కేటాయించారు. పట్టణంలోని రెండు కిలోమీటర్ల మేర వరద నిలిచే ప్రాంతంలో సిమెంటు రోడ్డును (రూ.5 కోట్లు) నిర్మిస్తున్నారు. మిగిలిన మార్గానికి రూ.43.80 కోట్లతో ప్యాచ్ వర్కులు, పూర్తిస్థాయి తారు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులన్నీ రెండు నెలల్లో పూర్తి చేస్తామని తాండూరు ఇన్‌ఛార్జి డీఈఈ శ్రవణ్ కుమార్ తెలిపారు.వికారాబాద్ జిల్లాలోని తాండూరు పట్టణం నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న గుంతలు, గోతులతో వాహనదారులు పడుతున్న కష్టాలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. రహదారులు, భవనాల శాఖ (ర.భ.శాఖ) అధికారులు ఈ కీలకమైన మార్గానికి మరమ్మతులు, పునర్నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు. ముఖ్యంగా.. తాండూరు పట్టణ పరిధిలోని మొదటి రెండు కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా పాడైపోయి, తారు లేచిపోయి.. కేవలం కంకర మాత్రమే మిగిలి ఉండేది. ఈ ప్రాంతంలో గత మూడేళ్లుగా వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు రోడ్డుపైకి చేరడంతో.. రోడ్డు పూర్తిగా గోతులమయంగా మారిపోయింది.దీంతో వందల కొద్దీ వాహనదారులు, వ్యాపారులు, ఉద్యోగులు మరియు విద్యార్థులు ప్రయాణించే ఈ మార్గంలో రాకపోకలు నరకప్రాయంగా మారాయి. అర గంటలో వెళ్లాల్సిన ప్రదేశానికి గంట సమయం పట్టేదని వాహనదారులు వాపోతున్నారు. ఈ తీవ్ర సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ర.భ.శాఖ అధికారులు ఒక ప్రణాళికను రూపొందించారు. తాండూరు ప్రారంభంలో.. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న రెండు కిలోమీటర్ల మార్గాన్ని అత్యంత పటిష్టమైన సిమెంటు కాంక్రీటు రోడ్డుగా (సీసీ రోడ్డు) మార్చుతున్నారుఈ పనులకు అంచనా వ్యయం రూ.5 కోట్లుగా నిర్ధారించారు. ఇక పట్టణాన్ని దాటిన తర్వాత హైదరాబాద్ వైపు మిగిలిన 38 కిలోమీటర్ల ప్రధాన రహదారిపై ఏర్పడిన గోతులు, గుంతలను పూడ్చేందుకు.. అలాగే పూర్తిస్థాయిలో తారు రోడ్డును పునర్నిర్మించేందుకు రూ.43.80 కోట్లు కేటాయించారు. ఈ నిధులు మొత్తం రహదారి నాణ్యతను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి. మొత్తంగా ఈ 40 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ, పునరుద్ధరణ కోసం ప్రభుత్వం దాదాపు రూ.48.80 కోట్లు ఖర్చు చేయనుంది. దీంతో హైదరాబాద్ వెళ్లే వారికి ప్రయాణ సమయం భారీగా తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ఈ పనుల పురోగతిపై తాండూరు ఇన్‌ఛార్జి డీఈఈ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు మరమ్మతులను వేగవంతం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తైన వెంటనే.. హైదరాబాద్ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చే ప్యాచ్ వర్కులను 20 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ముఖ్యంగా.. తక్షణమే రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చేయడమే తమ మొదటి ప్రాధాన్యత అని అన్నారు.ఆ తర్వాత.. రహదారిని పూర్తిస్థాయిలో, నాణ్యతా ప్రమాణాలతో మెరుగుపరచడానికి రెండు నెలల సమయం పడుతుందని డీఈఈ వివరించారు. ఈ మొత్తం పునర్నిర్మాణం పూర్తయితే.. తాండూరు నుంచి హైదరాబాద్‌కు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ఈ రోడ్డు అభివృద్ధి తాండూరు వాసులకు రాజధానితో మెరుగైన అనుసంధానాన్ని కల్పించి.. స్థానిక వ్యాపారాలకు, రవాణాకు మరింత ఊతం ఇస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇన్నర్ రింగ్ రోడ్డుకు నిధులు మంజూరు

హైదరాబాద్, నవంబర్ 22, తెలంగాణ అభివృద్ధికి కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం పనులు వేగవంతం కానున్నాయి. కేంద్రం అనుమతితో డిసెంబర్‌లో ఉత్తర భాగం కోసం టెండర్లు పిలవనున్నారు. సంగారెడ్డి నుంచి రాయగిరి వరకు 161.5 కి.మీ. ఈ రహదారిని ముందుగా నాలుగు లేన్లు అనుకున్నారు. కానీ ఇప్పుడు 6 లేన్లుగా విస్తరించనున్నారు. దీని అంచనా వ్యయం రూ.15,627 కోట్లకు చేరింది. త్వరలోనే ఈ రహదారి నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయంటున్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించనున్న రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) పనులకు సంబంధించి కీలకమైన అప్‌డేట్ వచ్చింది. ఆర్ఆర్ఆర్ పనులును ఉత్తర, దక్షిణ అంటూ రెండు భాగాలుగా విభజించిన సంగతి తెలిసిందే. వీటిల్లో ముందుగా ఉత్తర భాగం పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనుల్లో వేగం పెంచేందుకు నిర్ణయం తీసుకుంది. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులకు కేంద్రం నుంచి అనుమతి రావడంతో.. టెండర్లను ఆహ్వానించేందుకు ఎన్‌హెచ్ఏఐ ఇంజినీర్లు రెడీ అవుతున్నారు. డిసెంబర్, 2025లో ఈ టెండర్లు పిలవనున్నారు.ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం.. సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ గ్రామం నుంచి యాదాద్రి జిల్లాలో ఉన్న రాయగిరి వరకు ఉంది. అయితే తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఆర్ఆర్ఆర్ రహదారి నిర్మాణాన్ని 4 లేన్ల నుంచి ఆరు లేన్లకు మారుస్తూ నిర్ణయం తీసుకోవడమే కాక ఆమోద ముద్ర కూడా వేసింది. దీంతో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం అంచనా వ్యయం భారీగా పెరిగింది. దీని ప్రకారం.. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో నిర్మించబోయే 161.5 కిలో మీటర్ల ఆరు లేన్ల రోడ్డు నిర్మాణం ఖర్చు ఇప్పుడు రూ.15,627 కోట్లకు చేరింది. డిసెంబర్‌లో టెండర్లు ఆహ్వానించేందుకు అధికారులు రెడీ అవుతున్నారు. అయితే గతంలో ఈపీసీ పద్ధతిలో టెండర్లు పిలవగా.. ఇప్పుడు హ్యామ్ మోడల్‌లో పనులు చేయనున్నారు.ఆర్ఆర్ఆర్ మొత్తం పొడవు 343.5 కిలోమీటర్లు. దీని కోసం రూ.36 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలానే ఈ రహదారి నిర్మాణాన్ని 2 భాగాలుగా విభజించారు. ఉత్తర భాగం 161.5 కిమీ కాగా దక్షిణ భాగం 182 కిలోమీటర్లుగా నిర్ణయించారు. ముందుగా ఉత్తర భాగం పనులు పూర్తి చేయాలని నిర్ణయించడమే కాక.. డీపీఆర్ కూడా సిద్ధం చేశారు. అయితే ముందుగా 4 లేన్లతో ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టాలని భావించారు. ఇందుకు మొత్తం రూ.7,104.06 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేయడమే కాక గతేడాది అనగా 2024 డిసెంబర్లోనే టెండర్లు పిలిచారు.అయితే నగరంలో పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్ఆర్ఆర్ రోడ్డును ఆరు లేన్లుగా మార్చుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో నిర్మాణ వ్యయం కూడా భారీగా పెరిగింది. పెరిగిన అంచనాల ప్రకారం ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం రోడ్డు నిర్మాణానికి రూ.15,627 ఖర్చు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలిపాయి.ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం 161.5 కిలో మీటర్ల గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారిని.. హ్యామ్ పద్ధతిలో నిర్మించడానికి అధికారులు సిద్ధమయ్యారు. మొత్తం ఆరు ప్యాకేజీల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. టెండర్ దక్కించుకున్న సంస్థ రెండున్నర సంవత్సరాల కాలంలో పనులు పూర్తి చేయాలిన. అలానే 15 సంవత్సరాల పాటు రోడ్డు నిర్వహణ బాధ్యతలు చూసుకోవాలి.

# తగ్గిన భూముల ధరలు...

## కొనేందుకు 'నో' చెబుతున్న రియల్టర్లు..

నిజామాబాద్, నవంబర్ 22, కామారెడ్డి జిల్లాలో 'భూమ్' దందా ఒక్కసారిగా విలవిలా పడింది. ఏడాది క్రితం అత్యధిక ధరలతో అమ్ముడుపోయిన భూముల అమాంతంగా పడిపోవడంతో రియల్ వ్యాపారులు ఆర్థికంగా చతికిలబడ్డారు. మధ్యవర్తితంగా కొనుగోలు చేసిన భూములు అమ్ముడుపోకపోవడంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఏడాది క్రితం కోట్ల లోపలికిన భూముల ధర ప్రస్తుతం 40 శాతానికి తగ్గిపోవడంతో అనుకోవాలంటే అసలుకే నష్టం వస్తుందన్న ఆందోళన కలుగుతోంది.వ్యవసాయ భూములే కాకుండా ప్లాట్ల ధరలు కూడా తగ్గుముఖం పట్టడంతో రియల్ వ్యాపారులు తమ దందాను మూసుకునే పరిస్థితి ఏర్పడింది. మరి కొందరు వ్యాపారులైతే వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో జోరుగా సాగిన భూమ్ దందాతో ఆర్థికంగా బాగా స్థిరపడ్డ వ్యాపారులు తాజా పరిస్థితులతో కూడబెట్టుకున్న సొమ్మును వదులు కునే దుస్థితి ఏర్పడింది.టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూముల ధరలు అమాంతంగా ఆకాశానంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూముల ధరలపై తీవ్ర ప్రభావం పడింది. ధరలు తగ్గుముఖం పట్టడంతో భూములు ప్లాట్లు అమ్ముకునేవారు ముందుకు రాకపోవడంతో రియల్ వ్యాపారానికి బ్రేక్ పడింది.కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు బాన్సువాడ ఎల్లారెడ్డి పిట్లం బీర్కూర్ మదనూర్ జుక్కల్ ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఎకరం భూమి కోటి రూపాయలకు పైగా ధర పలుకుతుంది. ప్లాట్ల ధరలైతే గజానికి పదివేల నుండి 25 వేల రూపాయల వరకు ధర పలుకుతుంది. రోడ్ సైడ్ ప్లాట్ లకు ధర ఊహించే విధంగా పెంచేస్తున్నారు. పట్టణాలు మండల కేంద్రాలు ది నదినాభివృద్ధి చెందడంతో స్థలం ధరలు కూడా అడ్డగోలుగా పెరుగుతూ వస్తున్నాయి.ఆర్థికంగా పరిపుష్టి ఉంటే తప్ప వ్యవసాయ భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. మరికొన్ని చోట్ల గతంలో ఉన్న ధరలు ప్రస్తుతం కనిపించడం లేదు. ఒక్కసారిగా భూముల ధరలు పడిపోవడంతో అక్కడి వాసులు జాగల నమ్ముకోవాలంటేనే వెనుకడుగు వేస్తున్నారు. పట్టణాల వైశాల్యం పెరుగుతుండడం సమీప గ్రామాలను పట్టణంలో చేర్చడంతో జాగా ధర లక్షల నుండి కోట్లలోకి పెరిగి పోయింది. జిల్లాలో ఎల్లారెడ్డి బాన్సువాడ మున్సిపాలిటీగా మారడంతో భూముల ధరలపై ప్రభావం పడింది.ఫలితంగా భూముల అమ్మకాలు కొనుగోలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. పదిమంది కలిసి రియల్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేవారు. భూములను ప్లాట్లను కొనుగోలు చేసేటప్పుడు నామమాత్రంగా అడ్వాన్సులు చెల్లించి అట్టి వాటిని అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకునేవారు. వచ్చిన లాభాన్ని పదిమంది సమానంగా పంచుకునే పరిస్థితి ఉండేది. దీంతో రియల్ వ్యాపారం కొంతకాలం వరకు దండిగా నడిచింది. భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న కొనుగోలు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో మిన్నకుండ పోవాల్సి వస్తుంది.రియల్ దందాకు అడ్డు కట్టబడడంతో వ్యాపారాన్ని మానుకొని పరిస్థితి నెలకొందని పలువురు రియల్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుచోట్ల కొనుగోలు చేసిన భూములు ప్లాట్లు కూడా అమ్ముడుపోకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు తడిసీమొపై రియల్ వ్యాపారులు ముఖం చాటిసి పరిస్థితి కూడా నెలకొంది. మరికొందరైతే ఈ దందాలో ఇరుక్కుపోయి అరసత్వంగా వచ్చిన భూములు జాగాలను కూడా అమ్ముకొని అప్పులు కట్టే పరిస్థితి కూడా దాపరించింది.రియల్ వ్యాపారం కుదరవడంతో రిజిస్ట్రేషన్లు సైతం తగు ముఖం పట్టాయి. భూముల కొనుగోలు అమ్మకాలు లేకపోవడంతో రియల్ వ్యాపారులతో సందడిగా కనిపించే రిజిస్ట్రేషన్ ఆఫీసులు వేలవేల బోతున్నాయి. రియల్ వ్యాపారం జోరుగా సాగే రోజుల్లో కార్యాలయాలు కిక్కిరిసి కనిపించేవి. రిజిస్ట్రేషన్‌ల కోసం క్రయవిక్రియ దారులు కార్యాలయాల ముందు పడిగాపులు కాచి స్థితి ఉండేది.

ప్రస్తుతం భూము లు ధరల ప్రభావం పడడంతో సామాన్యులు కొనుగోలు చేసేందుకు జంకుతుండడంతో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు బిజీ తగ్గింది.జరుగుతున్న క్రయవిక్రయాలకు కొన్ని మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇంతకుముందు 50 కి పైగా రిజిస్ట్రేషన్లు జరిగేవని, పది రిజిస్ట్రేషన్లు జరగాలంటేనే కష్టంగా ఉన్నట్లు వాపోతున్నారు. డాక్యుమెంటరీ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు తో కలిపి భారీగానే సొమ్ము సమకూరేది. అత్యధికంగా రెవిన్యూ అందించే శాఖ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడంతో ప్రభుత్వానికి, భారీగానే గండి పడుతుంది.

# కారు నడిపేదెట్టా...

హైదరాబాద్, నవంబర్ 22, తెలంగాణలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పట్టు నిలుపుకోవడం ఒక సవాల్ గా మారనుంది. గతంలో మాదిరి అంత సులువు కాదు. ఎందుకంటే రేవంత్ రెడ్డి వ్యూహాలకు ధీటుగా వెళ్లాలంటే కేటీఆర్ నాయకత్వం సరిపోదన్నది పార్టీలో వినిపిస్తున్న టాక్. కేసీఆర్ ఇప్పటికీ ఫాం హౌస్ కే పరిమితమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఆయన వస్తారని కూడా ఆశించడం లేదు. అనారోగ్య కారణాలతో పాటు కేసీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కూడా దూరంగా ఉండే అవకాశాలే ఉన్నాయి. అయితే లోకల్ ఎన్నికలను కూడా బావాబామ్మర్దులే ఎదుర్కొనాల్సి ఉంటుంది. పార్టీ క్యాడర్ తో పాటు అభ్యర్థుల ఎంపిక కూడా వీరే దగ్గరుండి చూసుకుంటారు. కానీ బీఆర్ఎస్ నేతల్లో మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల తర్వాత కొంత నిరాశ ఏర్పడింది. కేసీఆర్ నాయకత్వం నాడు రెండు సార్లు అధికారంలోకి తెస్తే.. కేటీఆర్ నాయకత్వంలో పార్లమెంటు ఎన్నికలు, ఉప ఎన్నికల్లో ఓటమి చవి చూడాల్సి వచ్చిందన్న భావన కలుగుతుంది. గెలుపు పై ధీమా పెద్దగా లభించడం లేదు. హరీశ్ రావు, కేటీఆర్ లు ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు కూడా పెద్దగా జనంలోకి వెళ్లడం లేదు. అంతే కాకుండా క్షేత్రస్థాయిలో క్యాడర్ ను కూడా సిద్ధం చేయడంలో వీరిద్దరు విఫలమవుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కేసీఆర్ నామమాత్రంగానే మారిపోవడంతో పార్టీకి భవిష్యత్ ఉంటుందా? లేదా? అన్న భయం కూడా కార్యకర్తల్లో నెలకొని ఉంది.మరొకవైపు కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత హరీశ్ రావును టార్గెట్ చేస్తుండటం కూడా రాజకీయంగా ఇబ్బందికరంగా మారనుంది. కవిత జిల్లాల పర్యటనలతో పాటు సూటిగా ప్రశ్నలు సంధిస్తున్నారు. బీఆర్ఎస్ లో నాయకత్వంపై ఆమె ఘాటైన విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు అధికార పార్టీ విమర్శలకు సమాధానం చెప్పేకంటే కవిత వే?స్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పుకోవాల్సిన దుస్థితిని బీఆర్ఎస్ నాయకత్వం ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపు కారు పార్టీకి అంత సులువు కాదని అంటున్నారు. స్థానిక నాయకత్వం కొంత యాక్టివ్ గా ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి వ్యూహాల ముందు కేటీఆర్, హరీశ్ రావులు తేలిపోతారేమోనన్న బెంగ పట్టుకుంది.

# బీఆర్ఎస్ ఎందుకు కుప్పకూలింది?.

హైదరాబాద్, నవంబర్ 22, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఎదుర్కొన్న ఓటమి? కేవలం పరాజయం కాదు. గత ఒక దశాబ్దంగా హైదరాబాద్‌లో పర్పుల్ రంగులో మెరుస్తూ వచ్చిన బీఆర్ఎస్‌కు ఇది పెద్ద రాజకీయ హెచ్చరిక. పార్టీ అంచనాలు, క్యాడర్ ఆశలు? ఏదీ నెరవేరలేదు. బీఆర్ఎస్ ఎందుకు గెల్చుకోలేకపోయింది? ఎక్కడ తప్పు జరిగింది?జూబ్లీహిల్స్ ఫలితం బీఆర్ఎస్‌కు పెద్ద జోల్ట్. పార్టీ పాకేజీ కూడా లేకుండా, ప్రణాళిక దూరంగా ఉండగా, కాంగ్రెస్ మాత్రం వ్యూహాత్మకంగా ముందుకు సాగింది. కానీ ఈ ఓటమి ఒక్క కారణంతో రాలేదు. అందులో దాగి ఉన్న ఎన్నో లోతైన రాజకీయ పొరపాట్లు? నాయకత్వానికి అసలు తలనొప్పిగా మారాయి.ప్రచారం మొత్తంలో కేసీఆర్ ఒక్క సభ కూడా చేయలేదు. క్యాడర్‌కు ఇది పెద్ద మైనస్. హరీష్ రావు దూరంగా ఉండాల్సి రావడం కూడా పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది. పార్టీ పదేళ్లపాటు అధికారంలో ఉండి ఇంత తేలికగా వ్యవహరించిందన్న విమర్శలు వచ్చాయి.ప్రచారం సమయంలో ఎక్కడికక్కడ గ్రూపులు, వేర్వేరు నేతలు వేరు వేరు కార్యక్రమాల్లో ... బీఆర్ఎస్ నేతల్లో ప్రచారం సమయంలో కనిపించాల్సిన జోష్ కనిపించలేదు. అంతర్గత అసమ్మతి బాగా బయటపడింది. కొంతమంది నాయకులు కాంగ్రెస్ అభ్యర్థికి సహకరించారని వచ్చిన ఆరోపణలు క్యాడర్‌ను మరింత నిరుత్సాహపరిచాయి.ఇది ఓటర్ల మైండ్‌సెట్‌లో నేరుగా ప్రభావం చూపింది.జూబ్లీహిల్స్‌లో ముస్లిం ఓటర్లు కీలకం... ఇది తెలియని విషయం ఏం కాదు. అయితే ప్రచారం చూస్తే ఆ వర్గానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు, ప్రతినిధులు, గ్రౌండ్ యాక్టివిటీ ఏది కనబడలేదు. ఫలితం? ఆ వర్గం మొత్తం కాంగ్రెస్ వైపు మొగ్గు చూపింది.ఉపఎన్నికల్లో డోర్–టు–డోర్ ప్రచారం అత్యంత కీలకం. కానీ బీఆర్ఎస్‌కు అనేక ప్రాంతాల్లో బూత్ స్థాయి నాయకులు కనిపించలేదు. ప్రచారం ఈజీగా, నిర్లిప్తంగా సాగింది. కొన్ని కాలనీల్లో ప్రచారం కనిపించలేదన్న వాస్తవం? ఓటర్లను పార్టీ దూరం చేసింది.నియోజకవర్గ అభివృద్ధి గురించి చెప్పాల్సిన సమయంలో? బీఆర్ఎస్ పూర్తిగా హైడ్రా కూల్చివేతల ప్రాపగాండాపైనే నడిచింది. ఇది నేరుగా ప్రజలకు ఎలాంటి సమస్య కలిగించిందన్న అంశం మాత్రం బలంగా కన్విన్స్ చేయలేదు.కేటీఆర్ ప్రసంగాలు కూడా డెవలప్మెంట్ కంటే రేవంత్ రెడ్డి పై అటాక్ మోడ్‌లోనే ఎక్కువగా కనిపించాయి.గోపీనాథ్ మరణం మిస్టరీలా కాంగ్రెస్ ప్రాజెక్ట్ చేయడంలో విజయవంతమైంది. సునీతపై దాడి చివరి రోజులలో మరింత పెరిగింది. ఈ కాంట్రవర్సీలను కౌంటర్ చేయడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైంది. మహిళా ఓటర్లను ఇది బాగా ప్రభావితం చేసింది.కేటీఆర్ చివరి రెండు రోజుల వరకూ ప్రచారంలో యాక్టివ్‌గా కనిపించలేదు.

ప్రచారం ఉన్నప్పుడు కూడా ఆయనలో కనిపించాల్సిన ఆత్మవిశ్వాసం, ధైర్యం?అవి పాక్షికంగా మాత్రమే కనిపించాయి. పార్టీని ఒంటరిగా మోసిన ఆయనపై ఈ ఓటమి ప్రభావం అత్యధికంగా పడే అవకాశం ఉంది. ఎన్నికల్లో డబ్బు పంపిణీ కీలక పాత్ర పోషిస్తుందని అందరికీ తెలిసిందే. కానీ జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ పంచిందా? పంచలేదా?... ఈ అనుమానం ప్రజల్లో బలంగా వినిపించింది. ఈ గందరగోళం? సానుభూతి ఓటు కూడా కాంగ్రెస్ వైపు వెళ్లేలా చేసింది.మొత్తం మీద ? ఇది ఒక్క ఉపఎన్నిక కాదు, బీఆర్ఎస్‌కు రెడ్ అలర్ట్. ఈ చిన్న ఎన్నిక? పెద్ద రాజకీయ సంకేతాలను ఇచ్చింది. పార్టీ బలం ఎక్కడ ఉంది? బలహీనత ఎక్కడ బయల్పడింది? ఏ నాయకులపై ప్రజలు నమ్మకం కోల్పోయారు? ఈ ప్రశ్నలకు సమాధానం అన్వేషించకపోతే? బీఆర్ఎస్‌కు రాబోయే రోజులు మరింత క్లిష్టమయ్యే అవకాశముంది. జూబ్లీహిల్స్ పరాజయం? బీఆర్ఎస్‌కు సైలెంట్‌గా అనిపించినా? రాజకీయంగా పెద్ద ప్రమాద సంకేతమని విశ్లేషకులు చెబుతున్నారు. పార్టీ వ్యూహం, నాయకత్వం, ప్రచార పద్ధతిపై సమగ్ర సమీక్ష అవసరం ఉందనే అభిప్రాయం బలపడుతోంది.

# నత్తతో పోటీ పడుతున్న ఇందిరమ్మ ఇళ్లు

ఖమ్మం, నవంబర్ 22,ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆశించిన మేర ముందుకు సాగడం లేదు. సొంత స్థలం ఉండి, గూడు లేని వారికి సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం రూ. 5 లక్షలను నాలుగు విడతలుగా అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున గత జూన్, జులై నెలల్లో మొత్తం 4.50 లక్షల మంది లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేసింది.వీటిలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 3,38,681 మందికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన మంజూరు పత్రాలను అందజేసింది. అయితే ఇంటి నిర్మాణాలను 2,38,159 మంది లబ్ధిదారులు మాత్రమే ప్రారంభించారు. ఇంకా 1,00,522 మంది లబ్ధిదారులు ముగ్గులు కూడా పోయలేదు.

బేస్‌మెంట్ లెవల్ వరకు 87,313 ఇళ్లు, గోడల వరకు 42,627, శ్లాబ్ వరకు పూర్తయినవి 44,297 ఇళ్లు ఉన్నాయి. ఈ ఐదేళ్ల వరకు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఇళ్లను నిర్మిస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. మంజూరు పత్రాలు అందజేసిన తర్వాత 45 రోజుల్లో ఇళ్ల నిర్మాణలు చేపట్టాలని, లేదంటే ఇంటిని రద్దు చేస్తామని గతంలోనే సర్కార్ హెచ్చించింది. మంజూరు పత్రాలు అందజేసి నాలుగు నెలలు గడుస్తున్నా ముగ్గు పోసినా.. పునాది తీయలేదని పరిస్థితిలో లక్ష మంది వరకు ఉన్నారు. ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల వరకు ఉండాలని సర్కార్ షరతు పెట్టిన విషయం తెలిసిందే.వీరిలో కొందరు ఇంటి నిర్మాణం వైశాల్యం తక్కువగా ఉందని, మరి కొందరు చేతిలో డబ్బులు లేక ఇంటి నిర్మాణం పనులు మొదలు పెట్టడం లేదు. బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పిస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఇంకా లక్ష మందికి పైగా ముందుకు రావడం లేదు. సంబంధిత అధికారులు మాత్రం 15 రోజుల్లోగా ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి, పునాది పనులు మొదలు పెట్టాలని.. లేదంటే రద్దు చేస్తామని నోటీసులు జారీ చేస్తున్నారు. దీంతో సామాన్యుడికి సొంతింటి ని ర్మాణం కల గానే మిగిలిపోతుందనే ఆందోళన లబ్ధిదారుల్లో నెలకొన్నది.

ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవడానికి చాలమంది ముందుకు రాకపోవడానికి స్టీల్, సిమెంట్, ఇటుక, కంకర, ఇసుక ధరలతో పాటు మేస్త్రీల ఖర్చులు కూడా అమాంతం పెరడంతో ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవడానికి ముందుకురావడం లేదని తెలుస్తోంది. స్టీల్, సిమెంట్, ఇసుక ధరలను ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ రేటుకు అందించేందుకు ప్రభు త్వం కృషి చేస్తుందన్న హామీ ఎక్కడా అమలు కావడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల్లో కొందరికి సాంకేతిక కారణాల వల్ల బిల్లులు ఆలస్యం అవుందని, అందుకే ప్రా రంభించిన ఇళ్లు కూడా తొందరగా పూర్తి కావడం లేదని చెబుతున్నారు. ప్రభుత్వం అందజేసిన సాయం చాలకపోవడం, సకాలంలో బిల్లులు అందక , బిల్లుల కోసం కొందరు లంచాలు ఇచ్చుకోలేక చాలా మంది లబ్ధిదాలు ఇళ్లు నిర్మించుకునేందుకు ముందూ వెనుకా ఆలోచిస్తుంటే..నిబంధనలకు అనుగుణంగా లేవంటూ కేంద్ర ప్రభుత్వం మరికొన్నింటిని రద్దు చేస్తోంది.

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఫిర్యాదుల కోసం ప్రభుత్వం కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయగా, 83,229 మంది ఫోన్ చేశారు. వీటిలో 43,976 మందికి పరిష్కారాలు సూచించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు చెబుతు న్నారు.

వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు..

| | |
|---|---|
| మొత్తం లబ్ధిదారులు ఎంపిక | 4,50,000 |
| మంజూరుచేసిన ఇళ్లు | 3,38,681 |
| నిర్మాణాలు ప్రారంభమైనవి | 2,38,159 |
| బెస్‌మెంట్ లెవల్ వరకు వచ్చినవి | 87,313 |
| గోడల వరకు పూర్తయినవి | 42,627 |
| శ్లాబ్ వరకు పూర్తయినవి | 44,297 |

ఇప్పటివరకు చెల్లించిన డబ్బులు–రూ కోట్లలో

| | |
|---|---|
| విడుదల చేసిన డబ్బులు | రూ. 3053.99 కోట్లు |
| బేస్‌మెంట్ వరకు | రూ.1643.87 |
| రూఫ్‌లెవల్ వరకు | రూ. 759.53 |
| శ్లాబ్ వరకు | రూ. 650.59 |

## నడి రోడ్డుపై పుట్టినరోజు వేడుకలు

## తణుకులో ఆకతాయిల ఆగడాలు

తణుకు పట్టణంలో ఆకతాయిలు హద్దులు మీరుతున్నారు. . రద్దీగా ఉండే సమయంలో నడిరోడ్డుపై పుట్టినరోజు వేడుకలు జరుపుతున్నారు. నిన్న మొన్నటి వరకు జాతీయ రహదారిపై ఇలాంటి పుట్టినరోజులు చేసుకుంటూ వాహనదారులను ఇబ్బందులు పెడుతూ ఉండేవారు. ఇప్పుడు ఈ సంస్కృతి సాక్షాత్తు తణుకు పట్టణంలో రద్దీగా ఉండే వెంకటేశ్వర థియేటర్ సెంటర్ ప్రాంతంలో నడిరోడ్డు పైకి చేరింది. శుక్రవారం రాత్రి 8:30 గంటల సమయంలో వెంకటేశ్వర థియేటర్ సెంటర్ వద్ద పుట్టినరోజు వేడుకలు పేరుతో ఆకతాయిలు బాణసంచా కాల్చడంతో వాహనదారులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బాణాసంచా పలువురు వాహదారులు, పాదచారులపైకి దూసుకు రావడంతో స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు చూస్తూ ఊరుకుంటే ఇలాంటి సంస్కృతి మరింత పెచ్చు మీరుతోందని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు.

# BRS అవినీతి పై పోరాడి గెలిచి రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడు.

### KTR ఫార్ములా ఈ కార్స్ అవినీతి కేసు డైవర్ట్ కోసం సీఎం రేవంత్ రెడ్డి గారి పై చిల్లర కామెంట్స్..

### చనగాని దయాకర్ టీపీసీసీ జెన్రల్ సెక్రటరీ



2014To 2023 వరకు HMDA తో పాటు %ు+×జజ% భూముల తో పాటు దాదాపు 1000 ఎకరాలు అప్పనంగా అమ్మారని కేటిఆర్ పై ధ్వజమెత్తారు.

కేటిఆర్ అవినీతి కి సాక్షం hmda డైరెక్టర్ బాలకృష్ణ 1000 కోట్లతో ఏసీబీ దాడులు దొరికాడు..

హైదరాబాద్ చుట్టూ పక్కల కోకాపేట, బాచుపల్లి, ఉప్పల్ బాగాయత్, పటాన్చెరు లాంటి ఏరియాల్లో భూములను రియల్టర్ లతో కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు.

సీఎం పై KTR చిల్లర ఆరోపణలు మానుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తల దేహశుద్ధి తప్పదని అన్నారు.

టీజీఐసీసీ భూములను అమ్మకాలు , ఉపఎన్నికల కోసం, ghmc ఎన్నికల కోసం అడ్డగోలు వ్యహరించారని అన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక నూతన పారిశ్రకమిక విధానాన్ని తీసుకవచ్చి తెలంగాణ అభివృద్ధి పురోగతి సంధించిందని అన్నారు..

కేటీఆర్ పై వచ్చిన అవినీతి కేసు ను డైవర్ట్ చేయడానికి సీఎం పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

10 ఏళ్ల క్రితం టీజీఐసీసి భూమలను 30 వేల కోట్ల కోట్ల అవినీతి జరిగిందని అన్నార్ను

BRS హయాంలో అనకొండ లాగా తెలంగాణ భూములను అన్యాక్రాంతం కాగా, హైడ్రా తో ప్రభుత్య భూములను కాపాడు తున్నారని అన్నారు.

కేటిఆర్ అవినీతి ఏంటో సొంత చెల్లనే మాట్లాడుతుంది, కేటీఆర్ సిగ్గు శరం ఉంటే కవిత చేసి విమర్శలు పై జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు

# ఇందిర మహిళా శక్తి చీరలు పంపిణీ చేసిన: ఎంపీ చామల



**జనగామ ప్రజాబలం ప్రతినిధి:** జనగామ జిల్లా కేంద్రంలోని ఓం సాయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, స్థానిక శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, బెన్ షాలోవ్, ఆర్డీవోలు గోపిరామ్, వెంకన్న ఇతర అధికారులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# WAGF బోర్డుల శక్తి యొక్క

## విస్తృతమైన కథనాల అనువాదం: అత్యవసర సంస్కరణల కోసం ఒక సందర్భం

ముస్లిం సమాజం కోసం మతపరమైన, సామాజిక మరియు స్వచ్ఛంద ప్రయోజనాల కోసం ఉద్దేశించిన వక్ఫ్ ప్రాపర్టీలు, భారతదేశం అంతటా అవినీతి, దుర్వినియోగం మరియు నేరాలకు హాట్స్పాట్లుగా మారాయి, అనేక ఇటీవలి కేసులు వక్ఫ్ బోర్డుల యొక్క తనిఖీ చేయని శక్తిని, ఆస్తుల అక్రమ విక్రయాలు మరియు లీజు మరియు ఆర్థికంగా హైలైట్ చేస్తాయి. అక్రమాలు సమాజానికి భారీ నష్టాలకు దారితీశాయి.

ప్రయాగరాజ్ లోని బటాషా మండిలో ఉన్న ఇమాంబాద మీర్జా గులాం హైదర్లో అవినీతికి సంబంధించిన అత్యంత కఠోరమైన కేసుల్లో ఒకటి. 2017లో, అప్పటి ముతవల్లి (కేర్టేకర్), ఉత్తరప్రదేశ్ షియా వక్ఫ్ బోర్డు చైర్మన్ వసీం రిజ్వీతో కలిసి ఇమాంబాడాలో కొంత భాగాన్ని చట్టవిరుద్ధంగా కూల్చివేసి, స్పష్టంగా ఉల్లంఘించి వాణిజ్య సముదాయాన్ని నిర్మించారు. వక్ఫ్ ప్రాపర్టీ లీజు నియమాలు, 2014, కాంప్లెక్స్లోని దుకాణాలు మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరలకు లీజుకు ఇవ్వబడ్డాయి. అద్దెదారులు రూ. నుండి పెద్ద మొత్తాలను చెల్లించవలసి వస్తుంది. అక్రమంగా 30-60 లక్షలు. ఈ దుర్వినియోగం కారణంగా, వక్ఫ్ నెలవారీగా 25 లక్షల నష్టాన్ని తమిళనాడులో రాష్ట్ర రెవెన్యూ అధికారులు (ఎస్ఆర్లు) తమిళనాడు వక్ఫ్ బోర్డు (టీఎన్ఐడబ్ల్యూబ్) అధికారులతో కలిసి వందల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను అక్రమంగా విక్రయించేందుకు అనుమతించారు. రూ.1 లక్షకు పైగా వార్షిక ఆదాయాన్ని ఆర్జించే 1,030 వక్ఫ్ ఆస్తులలో 60% తమిళనాడు కోర్టు పథకం కిందకు వస్తుందని నివేదికలు సూచిస్తున్నాయి. అయినప్పటికీ, TNWB ఏకపక్షంగా ముతావల్లిస్ (సంరక్షకులు)ని నియమించడం మరియు తొలగించడం ద్వారా చట్టపరమైన విధానాలను దాటవేస్తోంది, బోర్డు అనుభవిస్తున్న అనియంత్రిత శక్తిని ప్రదర్శిస్తుంది. మరో వివాదాస్పద వక్ఫ్లో భూ కేటాయింపుల్లో డీఎంకే తిరుచ్చి

జిల్లా కార్యాలయం, కలైంగర్ అరివాలయం ఉంది. ఇది TNWBకి చెందిన ప్రధాన వక్ఫ్ భూమిలో నిర్మించబడింది. సరైన చట్టపరమైన చర్యలకు బదులుగా, భూమిని రాజకీయ పార్టీకి నామమాత్రపు అద్దెకు ఇచ్చారు. కేవలం వక్ఫ్ బోర్డు ఆమోదించిన తీర్మానం ఆధారంగా, ఎటువంటి న్యాయపరమైన పరిశీలన లేకుండా. ఈ చట్టవిరుద్ధమైన కేటాయింపు ఫలితంగా ముస్లిం సమాజానికి భారీ నష్టాలు వచ్చాయి. ఇంకా, TNWB నుండి సైద్ధాంతిక మరియు సెక్టారియన్ మద్దతు ఉన్న సమూహాలచే మసీదులు మరియు మతపరమైన ప్రదేశాలు బలవంతంగా స్వాధీనం చేసుకున్న అనేక సందర్భాలు ఉన్నాయి. కృష్ణగిరి జిల్లాలోని హజ్రత్ యాకుబ్ దర్గాను ప్రముఖ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) సభ్యుడు, TNWB అధికారుల మద్దతుతో బలవంతంగా స్వాధీనం చేసుకోవడం మరో భయంకరమైన కేసు. PFI తీవ్రవాద కార్యకలాపాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నందున, ఇటువంటి సంఘటనలు తీవ్రమైన భద్రతా సమస్యలను లేవనెత్తుతున్నాయి. పరిస్థితి యొక్క గురుత్వాకర్షణను అర్థం చేసుకోవడానికి,

మద్రాస్ హైకోర్టు ఇటీవల సయ్యద్ హైదర్ అలీ, మాజీ చైర్మన్ సయ్యద్ హైదర్ అలీకి దిగువ కోర్టు తీర్పును సమర్థించడం అత్యవసరం. తమిళనాడు వక్ఫ్ బోర్డు, FCRA ఉల్లంఘనలకు జైలు శిక్ష. ఈ తీర్పు వక్ఫ్ సంస్థలలో ప్రబలమైన ఆర్థిక దుష్ప్రవర్తనను మరియు మరింత అవినీతిని నిరోధించడానికి సంస్కరణల తక్షణ అవసరాన్ని హైలైట్ చేస్తుంది.

వక్ఫ్ చట్టానికి జవాబుదారీతనం, పారదర్శకత మరియు వక్ఫ్ ఆస్తుల సరైన పాలనను నిర్ధారించడానికి తక్షణ సవరణలు అవసరం. అనేక రాష్ట్రాల్లో ప్రబలంగా ఉన్న అక్రమ విక్రయాలు మరియు దుర్వినియోగాలను నిరోధించడానికి WAGF బోర్డు అధికారులను కఠినంగా పర్యవేక్షించడం అత్యంత కీలకమైన సంస్కరణల్లో ఒకటి. ఇంకా, వక్ఫ్ సంస్థలలో ప్రబలంగా ఉన్న అవినీతిని అరికట్టడానికి, ఆర్థిక అవకతవకలు మరియు అక్రమ లావాదేవీలలో ప్రమేయం ఉన్న WAGF బోర్డు సభ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. ఈ అవసరమైన సంస్కరణలు లేకుండా, ముస్లిం సమాజం వారి ప్రయోజనం కోసం ఉద్దేశించిన వారి విలువైన వనరులను కోల్పోతుంది.

వక్ఫ్ బోర్డులలో అవినీతి, దుర్వినియోగం మరియు అక్రమ లావాదేవీల యొక్క పునరావృత సందర్భాలు తక్షణ శాసన మరియు పరిపాలనా జోక్యాన్ని కోరుతున్నాయి. JNU యొక్క రేషమ్ ఫాతిమా ప్రొఫెసర్ మాట్లాడుతూ, సంస్కరణలు లేకుండా, వక్ఫ్ ఆస్తులు అవినీతి అధికారులు మరియు రాజకీయ ప్రయోజనాల ద్వారా దోపిడీకి గురవుతాయని, సమాజానికి సరైన వనరులను కోల్పోతుందని చెప్పారు.

# 2014 ముందు కేటీఆర్ ఆస్తులు ఎన్ని?

## గజ్జెల కాంతం, జనరల్ సెక్రటరీ



కేటీఆర్ చేసిన ఆరోపణలపై ప్రజాకోర్టులో చర్చకు సిద్ధమా?
కేటీఆర్ ఏమైనా స్వతంత్ర్య సమరయోధుడా?
రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలు కేసీఆర్, కేటీఆర్, హరీష్
55 కోట్లు
దోచుకున్న కేటీఆర్ దొంగ కాదా?
2014 ముందు కేటీఆర్ కి ఇల్లు, కార్ ఉందా?
2014 ముందు కేసీఆర్, కేటీఆర్, కవిత ఒకే ఇంట్లో ఉండేవాళ్ళు
కేసీఆర్ కుటుంబానికి హైదరాబాద్ లో ఒక్క ఎకరం
భూమి కూడా లేకుండే
కేసీఆర్ సీఎం అయ్యాక 600 ఎకరాలు ఎలా సంపాదించాడు
హరీష్ రావుకి అన్ని వేల ఎకరాలు ఎక్కడి నుండి వచ్చాయి
కేసీఆర్ ఫ్యామిలీకి ఇప్పుడు
ముప్పై వేల ఎకరాల భూమి
ఉంది
భూములు లాక్కోవడానికే కేసీఆర్ ధరణి తెచ్చారు
తెలంగాణ ప్రజలఅయ్యా జాగీరా
తెలంగాణను అన్ని రకాలుగా నాశనం చేసింది కేసీఆర్ ఫ్యామిలీ
పదేండ్లు దోచుకుంది ప్రజలపరం చేసేందుకు రేవంత్ ప్రయత్నం చేస్తున్నారు
రేవంత్ పై భూ కుంభకోణం ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు
దోచుకున్నది రేవంత్ బయటపెడుతున్నారనే కేటీఆర్ బాధ
ప్రజల భూముల్ని కేటీఆర్ తమ బినామీల పేరుతో దోచుకున్నారు
తమ సామాజిక వర్గం వారికే తెలంగాణ భూముల్ని దారాదత్తం చేశారు
దోచుకుంది పోతుందనే కేటీఆర్ బాధపడుతున్నాడు
సీఎం తమ సోదరులకు చిన్న పదవి కూడా ఇవ్వలేదు
రేవంత్ తన సొంత డబ్బుతో కనిపించినందుకే రాద్దాంతం చేశారు
టీడీపీ ఎమ్మెల్యేలను కేసీఆర్ బెదిరించి కొనలేదా?
కేటీఆర్ అరెస్ట్ కాక తప్పదు
కేటీఆర్ ను చర్లపల్లి జైలులో కాదు తీహార్ జైల్లో పెట్టాలి
కక్ష సాధింపు చేయాలంటే ప్రభుత్వం ఏర్పాటైన నెలకే జైలుకు పంపేవాళ్ళం

# ఈ నెల 29న 'దీక్షా దివాస్' ఘనంగా నిర్వహించాలి-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

### తెలంగాణ చరిత్రలో గొప్ప ఘట్టానికి గుర్తుగా 'దీక్షా దివాస్' నాయకులకు దిశానిర్దేశం చేసిన కేటీఆర్



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారు ఈ నెల 29న 'దీక్షా దివాస్'ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దశాబ్దన్నర క్రితం, పార్టీ అధినేత కె.సి.ఆర్ గారు 'తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో' అనే గొప్ప త్యాగ నిరతితో దీక్షను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. తెలంగాణ చరిత్రలో ఘనమైన ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని దీక్షా దివాస్ను పెద్దఎత్తున నిర్వహించాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి ఆయన ఈరోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా అధ్యక్షులు మరియు పార్టీ జనరల్ బాడీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, దీక్షా దివాస్ నిర్వహణకు సంబంధించిన మార్గదర్శనం చేశారు.

దీక్షా దివాస్ నిర్వహణకు ముందుగా, ఈ నెల 26వ తేదీన అన్ని జిల్లాల పార్టీ కేంద్రాల్లో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించుకోవాలని కేటీఆర్ సూచించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు సహా ఇతర కీలక నాయకులందరినీ ఆహ్వానించాలని ఆయన ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశాల ముఖ్య ఉద్దేశం, నవంబర్ 29న పార్టీ ఘనంగా నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమేనని కేటీఆర్ స్పష్టం చేశారు.

నవంబర్ 29న జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని అన్ని జిల్లా కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లోనే నిర్వహించాలి. ఈ సందర్భంగా ఒక రోజు ముందుగా, అంటే 28వ తేదీ సాయంత్రంలోగా జిల్లా కేంద్రాలు, పట్టణాలను బ్యానర్లు, ఫ్లెక్సీలతో అలంకరణ పూర్తి చేయాలి. పార్టీ కార్యాలయం ప్రాంగణాన్ని కూడా సుందరంగా అలంకరించాలి. జిల్లాలోని ముఖ్య నాయకులందరికీ ప్రత్యేకంగా సమాచారం అందించి, కనీసం 1000 మంది కీలక పార్టీ నేతలతో ఈ సమావేశాన్ని నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. మొదటగా తెలంగాణ తల్లికి, అమరవీరుల స్థూపానికి నివాళు లు అర్పించిన తర్వాత, కార్యక్రమం ప్రారంభానికి గుర్తుగా కెసిఆర్ గారి భారీ కటౌట్కు పాలాభిషేకం చేయాలి.

దీక్షా దివాస్ సందర్భంగా జరిగిన అనేక కీలక సంఘటనలు, వార్తలు, పరిణామాల సమాహారంతో కూడిన ఫోటో ప్రదర్శనను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఈ ఫోటోలను పార్టీ కేంద్ర కార్యాలయం జిల్లాకు పంపిస్తుంది. వీటితో పాటు, స్థానిక జిల్లాల్లో దీక్షా దివాస్ సందర్భంగా జరిగిన సంఘటనల ఫోటోలు, వార్తా కవరేజ్ క్లిప్పింగ్లతో మరొక ఉప విభాగాన్ని కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. కేవలం రాజకీయ ఉపన్యాసాలు కాకుండా, ఆనాటి ఉద్యమ స్మృతులను, ముఖ్యంగా దీక్షా దివాస్ వివరాలను అందించేలా మాట్లాడే వక్తలను ఆహ్వానించాలని, వారి సమయాన్ని ఇప్పుడే నిర్ధారించుకోవాలని కేటీఆర్ సూచించారు. దీక్షా దివాస్ రోజున పండ్ల పంపిణీ, వీలుంటే అన్నదానం లాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టవచ్చు. హైదరాబాద్లోని నిమ్స్ హాస్పిటల్లో ప్రత్యేకంగా పండ్ల పంపిణీ చేయనున్నారు. అలాగే, పార్టీ యూత్ మరియు విద్యార్థి విభాగం తరఫున ప్రతి యూనివర్సిటీలో దీక్షా దివాస్ కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ సందర్భంగా వారు దీక్షా దివాస్ పేరుతో, కెసిఆర్ గారి చిత్రంతో కూడిన ప్రత్యేక టీ-షర్టులను ధరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్లో ఘనంగా భగవాన్ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు



హైదరాబాద్ నవంబర్ 22 నల్లకుంట లోని సెయింట్ గ్యాబ్రియల్ స్కూల్లో భగవాన్ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విశ్వ ప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా తనకు చేతనేనంత ఇతరులకు సహకారాలు అందించాలని ఇతరులను బాధ పెట్టవద్దని జీవ హింస చేయవద్దని సత్యసాయి చెప్పిన వాక్కులను ఈ సందర్భంగా గుర్తు చేశారు.సత్యసాయిబాబ బోధనలు లక్షల మందికి మార్గం చూపాయన్నారు. అనంతరం విద్యార్థులందరూ కలిసి సత్యసాయి సూచనలు కలిగిన పేకార్డులు పట్టుకొని ఊరేగింపు జరిపారు.

# అప్పుల పై తప్పుడు ప్రచారం చేస్తున్న రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి: కేటీ రామారావు

**వడ్డీలపై కాంగ్రెస్ 'కాకి లెక్కల' డొల్లతనం బట్టబయలు చేసిన అక్టోబర్ నెల కాగ్ CAG నివేదిక**
**నెలకు రూ. 2300 కోట్లు కూడా లేని వడ్డీని రూ. 7 వేల కోట్లని అబద్ధాలు చెప్తున్నారు**
**కాంగ్రెస్ తెచ్చిన రూ. 2.23 లక్షల కోట్లు ఎక్కడికి పోయాయి?**
**సంక్షేమ పథకాలకు, ప్రాజెక్టుల కు బదులుగా 'స్కామ్'ల కోసమే అప్పులు**
**వడ్డీల లెక్కలపై పదేపదే అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి.**

గత 23 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి తెచ్చిన రూ. 2.23 లక్షల కోట్ల అప్పులు ఏ ఏ పథకాలకు, ఏ ఏ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారో వెంటనే వివరాలు విడుదల చేయాలి.

అదే విధంగా, గత 7 నెలలుగా వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పుల వివరాలను కూడా తక్షణమే ప్రజల ముందు ఉంచాలి.

వీటితోపాటు ఈ అంశంలో ప్రజలను ముఖ్యంగా శాసనసభను తప్పుదోవ పట్టించినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ మరోసారి డిమాండ్ చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ముఖ్యంగా గత ప్రభుత్వం చేసిన అప్పులపై పదేపదే చెబుతున్న 'కాకి లెక్కల' డొల్లతనం కాగ్ (%జూ+%) నివేదిక ద్వారా మరోసారి పూర్తిగా బట్టబయలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాగ్ నివేదిక అక్టోబర్ నెల కోసం విడుదల చేసిన లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు అప్పులు వాటికి కడుతున్న వడ్డీలను తన నివేదికలో చాలా స్పష్టంగా పేర్కొన్నదని కేటీఆర్ తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పదేపదే అప్పుల కాకి లెక్కలు అన్ని మరోసారి తేలిపోయాయని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఆదాయం, కొత్త అప్పులు సరిపోతున్నాయంటూ కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని కాగ్ తాజా లెక్కలు పూర్తిగా కొట్టిపారేశాయని ఆయన ధ్వజమెత్తారు.

ప్రతి నెలా రూ. 6,000 నుంచి రూ. 7,000 కోట్లు వడ్డీల కోసమే చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. కానీ కాగ్ ఇచ్చిన తాజా నివేదిక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధాల పైన మరోసారి చెంప దెబ్బ లాంటి వాస్తవాలను బయటపెట్టింది అని కేటీఆర్ విమర్శించారు.

కాగ్ లెక్కల ఏప్రిల్ 2025 నుండి అక్టోబర్ 2025 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన మొత్తం వడ్డీ కేవలం రూ. 16,529.88 కోట్లు. అంటే నెలకు సగటున కేవలం రూ. 2,361.41 కోట్లు మాత్రమే అన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు మాత్రం పదేపదే 6000 నుంచి 7000 కోట్లు ప్రతినెల వడ్డీలు కడుతున్నామంటూ తప్పుదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు చెబుతున్న దానిలో సగం కూడా వడ్డీలకు వెళ్లడం లేదు. వడ్డీల పేరుతో అబద్ధాలు చెప్పి, పాలన చేతకానితనాన్ని, తాము చేస్తున్న తప్పులను అవినీతిని అప్పుల మాటున దాచిపెడుతుందని కేటీఆర్ మండిపడ్డారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అప్పుల మధ్య ఉన్న తేడాను కేటీఆర్ వివరంగా స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ప్రతి పైసా ద్వారా ఆస్తులను సృష్టిస్తే ఈ ప్రభుత్వం మాత్రం అప్పుల సునామిని సృష్టించి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం వైపు నడిపిస్తుందని మండిపడ్డారు. పార్లమెంటు లెక్కల ప్రకారం పది సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం కేవలం 2.80 లక్షల కోట్ల అప్పులు తీసుకువస్తే, 23 నెలల కాలంలోనే దాదాపు రెండు లక్షల 30 వేల కోట్ల అప్పులను కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిందని కేటీఆర్ అన్నారు. ఆనాడు మిషన్ భగీరథ కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి మిషన్ కాకతీయ వేలకోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం వంటి అనేక ఉత్పాదక ఆస్తులను సృష్టించిందని, కానీ ఈ ప్రభుత్వం ఎలాంటి కొత్త పథకం లేకుండానే, ఒక్క ప్రాజెక్టు ప్రారంభం కూడా చేయకుండానే, కనీసం మౌలిక వసతుల కోసం ఒక్క ఇటుక పేర్చకుండానే రెండు లక్షల 30 వేల కోట్ల రూపాయల అప్పులు తీసుకువచ్చి ఏం చేసిందని కేటీఆర్ ప్రశ్నించారు.

అక్టోబర్ నెల కోసం విడుదల చేసిన కాగ్ నివేదికతో వడ్డీల వాదనలో డొల్లతనం బయటపడటంతో, ఇంత భారీ మొత్తంలో చేస్తున్న అప్పులన్ని ఎవరి జేబుల్లోకి పోతున్నాయో ప్రజలుకు తెలియజేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వడ్డీల పేరుతో పదేపదే అబద్ధాలు చెబుతూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, వాస్తవానికి ఈ అప్పులన్నింటినీ తమ అనుచరులు, మధ్యవర్తులు మరియు ఢిల్లీకి మూటలను పంపడానికే ఉపయోగిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 'స్కామ్‌గ్రెస్ ఏటీఎం' గా మార్చారు. ఇన్ని రోజులు వడ్డీల కోసమే అప్పులు చేస్తున్నామని కాంగ్రెస్ వాళ్ళు చెప్పుకొచ్చినా, కాగ్ నివేదికతో మరోసారి వాదనలోని డొల్లతనం బట్టబయలైనందున, ఈ అప్పులన్నీ దేని కోసం చేశారో వెంటనే ప్రజలకు వివరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కేటీఆర్ కొన్ని ముఖ్యమైన డిమాండ్లు చేశారు. వడ్డీల లెక్కలపై పదేపదే అబద్ధాలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలి. గత 23 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి తెచ్చిన రూ. 2.23 లక్షల కోట్ల అప్పులు ఏ ఏ పథకాలకు, ఏ ఏ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారో వెంటనే వివరాలు విడుదల చేయాలి. అదే విధంగా, గత 7 నెలలుగా వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పుల వివరాలను కూడా తక్షణమే ప్రజల ముందు ఉంచాలన్నారు. వీటితోపాటు ఈ అంశంలో ప్రజలను ముఖ్యంగా శాసనసభను తప్పుదోవ పట్టించినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కేటీఆర్ మరోసారి డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా అప్పుల పేరు చెప్పి ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయకుండా తప్పించుకుంటే కుదరదని, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అప్పుల కాకి లెక్కలు ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత జేబులు నింపుకోవడం పక్కన పెట్టి తీసుకు వస్తున్న అప్పులతో ప్రజలకు సంక్షేమ పథకాలను రాష్ట్ర భవిష్యత్తు కోసం మౌలిక వసతుల నిర్మాణ ప్రాజెక్టులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

# భవిష్యత్తు అవసరాల కోసం భూములు మిగల్చవా రేవంత్ రెడ్డి.







తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పాలసీ మరొక తాజా స్కాం. కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ అయినటువంటి కాంగ్రెస్ పార్టీ కొత్త చేస్తున్న స్కామే ఈ కొత్త పాలసీ.

హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ కాదు, హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ లూటింగ్ పాలసీ.

పారిశ్రామిక వాడల్లోని దాదాపు పది వేల ఎకరాల భూమిని పప్పు బెల్లాల్లా అమ్ముకునే కుట్రకు తెరలేపింది రేవంత్ ప్రభుత్వం.

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కూడా అడ్డగోలు దోపిడీ మీదనే దృష్టి పెట్టిండు రేవంత్ రెడ్డి

లగచర్ల కావొచ్చు, హెచ్ సీయూ భూములు కావొచ్చు. ఇలా ఏది చూసినా దోపిడీనే.

ప్రజలకు ఏం చేయాలనే దోరణి కంటే కూడా, ఎక్కడ ఎంత దోపిడి చేయాలన్నదే రేవంతు ఆలోచన విధానం.

మా హయాంలో అనుమతులు వార్తలు, పెట్టుబడుల వార్తలు వచ్చేవి. అమ్మకాల వార్తలు కాంగ్రెస్ హయాంలో వస్తున్నయి.

మాది నమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం అయితే, కాంగ్రెస్ అమ్మకాన్ని పెంచిన ప్రభుత్వం

గజాల లెక్కన మొదలు కొని, వేల ఎకరాల దాకా ప్రతి ఇంచు భూమి అమ్మేస్తున్నడు.

హౌజింగ్ బోర్డు లో ఉన్న ఆరు గజాలు, ఎనిమిది గజాలు కూడా అమ్ముతున్నడు రేవంత్ రెడ్డి

గతంలో ఇదే రేవంత్ రెడ్డి భూములు అమ్ముకుంటూ పోతే ఎలా, ఆసుపత్రులు, విద్యాలయాలు చివరకు స్మశానాలు ఏర్పాటు చేయడానికి కూడా భూములు మిగలవు అన్నడు.

నాడు సుద్దపూస లేక్క మాట్లాడి, ఇప్పుడు భూములు తెగనమ్ముతున్నడు.

భవిష్యత్తు అవసరాల కోసం భూములు మిగల్చవా రేవంత్ రెడ్డి.

నగరం విస్తరణ జరిగితే, ఇతర రాష్ట్రాల్లో పారిశ్రామిక భూములను 50శాతం భూమిని ప్రభుత్వం తీసుకొని, మిగతా 50శాతం భూములను ఫీజులు తీసుకొని రెగ్యులరైజ్ చేస్తున్నరు.

కానీ రేవంత్ రెడ్డి మాత్రం కేవలం 30శాతం తీసుకొని తెగనమ్ముతున్నడు

అనుముల రేవంత్ రెడ్డి కాదు, అమ్మకాల రేవంత్ రెడ్డి

నిన్న బిఆర్ఎస్, కేటీఆర్ గారు చెప్పిన మాటలు అక్షరసత్యం

శ్రీధర్ బాబు గారు కూడా కొన్ని ఒప్పుకున్నారు. అందుకు థ్యాంక్స్

వేల కోట్లు, లక్షల కోట్లు కొల్లగొట్టేందుకు తెరలేపిన స్కాం ఇది

9292 ఎకరాల భూమిని 30శాతం రిజిస్ట్రేషన్ ద్వారా కట్టబెడితే 5వేల కోట్లు వస్తుందని శ్రీధర్ బాబు గారే చెప్పారు

9292 ఎకరాల భూముల విలువ 5లక్షల కోట్లు. 5లక్షల కోట్లు విలువైన భూమిని 5వేల కోట్లకే ఎందుకు కట్టబెడుతున్నారు.

మిగతా నాలుగు లక్షల 95వేల కోట్లు స్కాం కదా?

ఎందుకు కట్టబెడుతున్నారు. దీని వెనుక ఉన్న మత్లబ్ ఏమిటి?

9292లో మొత్తం భూమి కాదు, ఇందులో రోడ్లు, మోరీ పోగా 4740ఎకరాలే ఉంటదని మంత్రి బుకాయించారు

నేను అథారిటీగా చెబుతున్నాను. రెవెన్యూ రీసోర్సు మొబిలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ గా చెబుతున్నా. నాతో పాటు కేటీఆర్ గారు, ప్రశాంత్ గారు ఇతర మంత్రులు ఉన్నారు. ఆరోజు కూడా ఈ ప్రతిపాదన వచ్చింది.

శ్రీధర్ బాబు గారు నేను సవాల్ చేస్తున్నా..

నిజంగా 4740 ఎకరాలే ప్రభుత్వం పెట్టిందా? దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

సగానికి సగం తగ్గించి చూపే ప్రయత్నం చేస్తున్నాడు శ్రీధర్ బాబు గారు

భూ కుంభకోణం పరిధి తగ్గించే ప్రయత్నం చేసారు మంత్రి గారు

ప్రభుత్వం డొల్లతనం స్పష్టంగా బయటపడ్డది

నిన్న కేటీఆర్ గారు అడిగిన అనేక ప్రశ్నలకు మంత్రి గాని, ప్రభుత్వం గాని సమాధానం చెప్పలేకపోయింది

మన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ తో పోల్చితే రెండు రెట్ల స్కాం

రెండు బడ్జెట్ లతో సమానమైన ఇంతటి నిర్ణయాన్ని అసెంబ్లీలో చర్చ పెట్టకుండా రాత్రికి రాత్రే చేస్తం అంటే ఎందుకు ఊరుకుంటాం

కేటీఆర్ గారు అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా ప్రభుత్వం ఎందుకు సమాధానం చెప్పదు.

కోర్టు ఆర్డర్ ఉన్నందున ఆనాడు మేము ఆజామాబాద్ భూముల విషయంలో నిర్ణయం తీసుకున్నాం. ఎస్ ఆర్ వో కింద 200 శాతం తీసుకున్నం.

ఈనాడు కాంగ్రెస్ మాత్రం 30శాతం కడితే చాలు అంటున్నది.

5లక్షలు రావాల్సిన చోట 5వేల కోట్లు మాత్రమే వస్తాయని మంత్రి కుండబద్దలు కొట్టారు.

రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం ఇది.

వారం రోజుల్లో అప్లికేషన్లు పెట్టాలి, వారంలో టీజీఐఐసీ అప్లికేషన్ల పరిశీలన, అవతల వారం రోజుల్లో అధికారుల కమిటీ అనుమతి, ఇది వచ్చిన రెండు నెలల్లో మొత్తం స్కాం కథ పూర్తి.

అంటే 2 నెలల్లో 5లక్షల కోట్లకు స్కెచ్ వేసింది రేవంతు సర్కారు.

మార్కెట్ లో అమ్మితే 5లక్షల కోట్లు వస్తయి కదా అంటే సమాధానం లేదు?

కోర్టు కేసులు, లీజుల వివాదాలు కారణం చూపి మొత్తం భూమిని తక్కువ ధరకే కొల్లగొట్టాలని కుట్ర చేస్తున్నారా అంటే సమాధానం లేదు.

ఆనాడు బొందల గడ్డకు కూడా భూముల ఉండవు అన్నవు, నేడు గజాల చొప్పున భూములు అమ్ముతున్నావు

ప్రపంచ పెట్టుబడులు ఆకర్షించేందుకు టీఎస్ ఐపాస్ పాలసీ తెచ్చినం.

కాంగ్రెస్ మాత్రం భూములు అమ్మడానికి హిల్ టీపీ పాలసీ తెస్తున్నరు.

ఓఆర్ఆర్ లోపల కాలుష్యం చేసే పరిశ్రమలను వెలుపలకు పంపాలి.

గ్రీన్ కంపెనీలు కూడా మీ పాలసీ ద్వారా తరలి వెళ్తాయి. మీ వల్ల ఆ కంపెనీలు కూడా పోతాయి ఉపాధి ఉద్యోగాలు లేకుండా పోతాయి.

మాది ఖజానా నింపే పాలసీ, కాంగ్రెస్ ది వాళ్ల జేబులు నింపుకునే పాలసీ

ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు వదిలి, దోచుకునే పాలసీలు తెస్తున్నరు.

గతంలో మేము కాలుష్య పరిశ్రమల్లో 50శాతం భూముల్లో ఐటీ కంపెనీలు పెట్టుకోవచ్చని, మిగతా 50శాతం గృహ అవసరాలకు వాడుకోవచ్చు అన్నం.

కాంగ్రెస్ మాత్రం వాణిజ్య, వ్యాపార, రియల్ ఎస్టేట్ కోసం వినియోగించుకోవచ్చు అంటున్నది.

రియల్ ఎస్టేట్ బ్రోకరీ ప్రభుత్వం ఇది.

బిజేపీ ఎందుకు మౌనంగా ఉంది. కాంగ్రెస్ తో కుమ్మక్కు కాకుంటే విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డిని..

ఎనిమిది ప్రశ్నలు సూటిగా అడుతున్నా. ప్రభుత్వ దోపిడినీ పూర్తి ఆధారాలతో బయటపెడుతున్నా. సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.

1, సబ్ రిజిస్ట్రేషన్ వ్యాల్యూ, టీజీఐఐసీ వ్యాల్యూ అని రెండు ఉంటాయి. సాధారణంగా టీజీఐఐసీ రేటు ఎక్కువగా ఉంటది. రెండు, మూడు రెట్లు ఉంటుంది. ప్రభుత్వానికి లాభం చేకూరాలని మేం టీజీఐఐసీ రేటుకు భూములు ఇచ్చినం. రేవంతు రెడ్డి ప్రభుత్వం మాత్రం ఎస్ ఆర్ వో వ్యాల్యూలో కేవలం 30శాతం రేటు చెల్లించి భూములు కట్టబెడుతున్నది. టీజీఐఐసీ రేటు కాదని, ఎస్ ఆర్ వో రేటును ఎందుకు పరిగణలోకి తీసుకున్నరో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం

2, హైదరాబాద్ లో ఎస్ ర్ వో ధరలు తక్కువగా ఉన్నయి, త్వరలో పెంచుతామని ప్రకటనలు చేసిన రేవంత్ ప్రభుత్వం. ఇప్పటి వరకు పెంచింది లేదు. ముందుగా ఓఆర్ఆర్ లోపల, ఆ తర్వాత బయట పెంచుతాం అన్నరు. అది అమలులోకి రాక ముందే ఈ పాలసీని ఎవరి మేలు కోసం తెచ్చారు? ఎందుకోసం హడావుడిగా అమలు చేస్తున్నారు? పారిశ్రామిక వేత్తలకు ఒక విధానం, పేదలకు ఒక విధానం. సవరించిన భూముల రేట్లు కేవలం పేదలకేనా? ఓఆర్ఆర్ లోపల ఉన్న భూములు కట్టబెట్టడాన్ని ధరలు సవరించే వరకు ఎందుకు ఆగటం లేదు?

3, ఉదాహరణకు వంద రూపాయలు గజం ఉంటే, బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు వందలు తీసుకొని ప్రభుత్వ ఖజానా నింపింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు 30రూపాయలకు తగ్గించింది? లక్షల కోట్లు రాకుండా రాష్ట్ర ఖజానాకు నష్టం చేస్తున్నది వాస్తవం కాదా?

4, నాడు నో ఎల్ ఆర్ ఎస్, నో బీ ఆర్ ఎస్ అన్నడు రేవంత్ రెడ్డి. అధికారంలోకి వచ్చాక ఒక పేదవాడు కొద్ది గజాల్లో భూమి కొని, రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమికి సైతం ఎల్ ఆర్ ఎస్ వసూలు చేసాడు? ఒక పేదవాడు కొన్న భూమికి అయితే ఎస్ ఆర్ వో పై 60, 80శాతం ఎల్ ఆర్ ఎస్ వసూలు చేసారు, కానీ ఇప్పుడు కేవలం 30శాతానికే మల్టిపుల్ జోన్ గా కన్వర్ట్ చేస్తున్నారు. పేదవాడికి ఒక న్యాయం, పెద్దోడికి ఒక న్యాయం ఉంటదా? ఈ పాలసీ ఎవరికోసం ప్రభుత్వం సమాధానం చెప్పాలి?

5, దసరాకు, దీపావాళికి ఆఫర్లు చూస్తుంటాం. కానీ ఈ పాలసీలో రేవంత్ రెడ్డి బొనాంజా పెట్టిండు. 30శాతానికి ల్యాండ్ కన్వర్ట్ చేయడమే కాదు, ఈ 30శాతంలోనే ఆల్ ప్రాసెసింగ్ ఫీజులు కూడా ఉన్నయి. రెవెన్యూ, హెచ్ఎండీఏ కి ఒక్క రూపాయి కూడా కట్టనవసరం లేదు. చేంజ్ ఆఫ్ ల్యాండ్ యూస్, నాలా కన్వర్షన్.. ఇట్ల దేనికి దరఖాస్తు చేయడం అవసరం లేదు. కన్వర్షన్ రూపంలో హెచ్ ఎం డీఏకు వచ్చే 13,500 కోట్ల రూపాయలు రాకుండా చేసిందు రేవంత్ రెడ్డి.

6, ఓఆర్ఆర్ లోపల మాత్రమే కాదు, ఓఆర్ఆర్ చుట్టు పక్కల భూములు కూడా కొల్లగొట్టే కుట్ర ఈ పాలసీలో ఉంది. ఇది నిజమా కాదా సమాధానం చెప్పాలి? రేవంత్ రెడ్డి, అనుముల బ్రదర్స్ జేబులు నింపే పాలసీనా కాదా సమాధానం చెప్పాలి?

7, ఆరు నెలల కిందనే ఈ పాలసీకి రూపకల్పన చేసారు. విలువైన భూములను, సగానికి సగం అనుముల బ్రదర్స్ చేతుల్లోకి పోయింది. అగ్రిమెంట్లు చేసుకున్నరు. కమీషన్లు, వాటాలు కూడా మాట్లాడుకున్నరు. ప్రీప్లాన్డ్ స్కాం ఇది. ఇది నిజామా కాదా సమాధానం చెప్పాలి? త్వరలో ఆ భూములు, ఎవరు ఎక్కడ అగ్రిమెంట్ చేసారు కూడా బయటపెడుతాం? ఇది ముమ్మాటికి ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ కాదు, రేవంత్ రెడ్డి ఫ్యామిలీ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ. వీటన్నిటికి ఆర్ ఆర్ టాక్స్ అదనం.

8, వచ్చే 30శాతం డబ్బును అయినా కొత్త పరిశ్రమలకు వాడుతరా, పారిశ్రామిక కారిడార్లు అభివృద్ధి చేయడం కోసం వాడుతరా? లేదా బడా బడా కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు తీసుకొని వారి బిల్లులు చెల్లించేందుకు వాడుతారా? ఎందుకుంటే ఇది టీజీఐఐసీ డబ్బు. సమాధానం చెప్పాలి.

ఈ ఎనిమిది ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

పారిశ్రామిక వేత్తలకు మేము ఇన్సెంటివ్స్ ఇస్తే, మీరు బిల్డర్లు, వ్యాపారులుగా తయారు చేస్తున్నారు.

భారత దేశంలో ఇంత పెద్ద భూ స్కాం లేదు, ద బిగ్గెస్ట్ ల్యాండ్ స్కాం ఇన్ ఇండియా

అసెంబ్లీ పెట్టి వెంటనే చర్చకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

ఇది మీ అయ్య జాగిరి కాదు, నాలుగు కోట్ల ప్రజల ఆస్తి.

తాతల తండ్రుల తరతరాల ఆస్తి ఇది. మీరు ఇష్టం వచ్చినట్లు అమ్ముతం అంటే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు.

అసెంబ్లీ పెట్టి పాలసీపై చర్చ పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

జేబులు నింపుకోవడానికి పాలసీలు చేస్తే చూస్తూ ఊరుకోం బిఆర్ఎస్ ప్రశ్నిస్తుంది.

నిన్న కేటీఆర్ గారు వేసిన ప్రశ్నలకు, నేను వేసిన 8 ప్రశ్నలకు నిజాయితీ ఉంటే సమాధానం చెప్పండి.

తిట్టినా, కేసులు పెట్టినా నిన్ను వదలం రేవంత్ రెడ్డి. ప్రజల హక్కులు, ఆస్తులు కాపాడమే ప్రతిపక్షం బాధ్యత. నిన్ను నిలదీస్తూనే ఉంటం. ప్రజా క్షేత్రంలో నీ తప్పులను ఎండగడుతూనే ఉంటం

# వేములవాడలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 24 మందికి జైలు శిక్షలు, జరిమానా, 63 మందికి జరిమానాలు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు, తస్మాత్ జాగ్రత్త.

## వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 87 మంది మందుబాబులు పట్టుబడగా అందరిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 24 మంది మందుబాబులకు జైలు శిక్షలు, జరిమానాలు, 63 మందికి జరిమానాలు విధిస్తూ వేములవాడ మెజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు వేములవాడ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

జైలు శిక్ష, జరిమానా పడిన వారి వివరాలు.

1) 20 మందికి ఒక్కొక్కరికి మూడు రోజుల జైలు శిక్ష, 5000/బిరూపాయల జరిమానా.

2) ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష, 3500/బిరూపాయల జరిమానా.

3) ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష, 3500/బిరూపాయల జరిమానా.

4) ఇద్దరికీ 05 రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 5000/బిరూపాయల జరిమానా.

5) 61 మందికి ఒక్కొక్కరికి 2000/బిరూపాయల జరిమానా.

6) ఇద్దరిలో ఒక్కొక్కరికి 3500/బిజరిమానా.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందుబాబులకు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతిరోజు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి వారి తల్లిదండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుపడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతాయని, ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ.

## వేములవాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ చల్మెడ ఆధ్వర్యంలో 400 దుప్పట్ల పంపిణీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ వసతి సంక్షేమ గృహాలలో ఉండి విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థిని, విద్యార్థులకు తమ వంతు సహాయంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారథ్యంలో, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆలోచన మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా జిల్లాలోని పేద విద్యార్థులకు చలికాలం దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ తరపున చేపట్టారు.

ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గం లోని వేములవాడ పట్టణంలో శుక్రవారం రోజు నుండి బీసీ, ఎస్సీ, బాలుర, బాలికల సంక్షేమ వసతి గృహాలకు, అలాగే కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో గల బాలుర వసతి సంక్షేమ గృహానికి, చందుర్తి మండల కేంద్రంలో గల బాలుర వసతి సంక్షేమ గృహానికి, రుద్రంగి మండల కేంద్రంలో గల బాలుర వసతి సంక్షేమ గృహానికి దాదాపుగా 400కు పైగా దుప్పట్లు వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ. లక్ష్మీనరసింహారావు సహకారంతో విద్యార్థులకు, విద్యార్థి విభాగం నాయకులతో కలిసి, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా దుప్పట్లు అందుకున్న విద్యార్థిని, విద్యార్థులు స్పందిస్తూ చలికాలం మాకు ఈ దుప్పట్లు ఎంతో సౌకర్యంగా ఉంటాయని, మాకు సహాయం చేసిన చల్మెడ లక్ష్మీనరసింహారావుకు కృతజ్ఞతలు అని ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మా సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, వేములవాడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కొండ కనకయ్య, వాసాల శ్రీనివాస్, నీరటి మల్లేశం, పోతు అనిల్ కుమార్, మంథ సందీప్, సాయి గౌడ్, దిలీప్, చందుర్తి, రుద్రంగి, కొనరావుపేట మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య, తిరుపతి, మల్యాల దేవయ్య, రుద్రంగి మండల మాజీ ఎంపీపీ గంగం స్వరూపబిమహేష్, సెస్ డైరెక్టర్ గంగారం, గ్రామ శాఖ అధ్యక్షులు కమలాకర్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడలో అభివృద్ధి పేరుతో ప్రజలను భయాందోళనకు గురి చేస్తే సహించేది లేదు.

## నిర్వాసితులను గుర్తించకుండానే రోడ్డును ఆక్రమిస్తారా.

## పాత ఆంధ్ర బ్యాంక్ రహదారి నిర్వాసితులకు అన్యాయం చేస్తే ఊరుకోం.

## వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని, వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిని ఎవరు అడ్డుకోవడం లేదని, స్వాగతిస్తున్నప్పటికీ ప్రభుత్వ పనితీరు పైనే ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు అన్నారు. రాజన్న ఆలయంలో చేస్తున్న అభివృద్ధి ఇప్పటికి రహస్యంగా ఉంచడమే కాకుండా కనీసం స్థానిక పట్టణ వాసులకు కూడా వెల్లడించకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి అన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి ఎప్పటిలోగా పూర్తి చేస్తామని చెప్పకుండానే రాజన్న ఆలయాన్ని మూసివేశారు. దీంతో ఇప్పటికే వేలాది కుటుంబాలు (చిరు వ్యాపారులు) రోడ్డున పడ్డాయి. చిరు వ్యాపారులకు వ్యాపారం నడుస్తుందో, నడువదో తెలియని పరిస్థితులలో అనేక మంది చిరు వ్యాపారులు భయాందోళన మధ్య బ్రతుకుతున్నారు. అభివృద్ధి జరిగితే వ్యాపారం వృద్ధి చెందుతుంది అన్న ఆశ కూడా లేకుండా ఉంది. ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనితీరు అభివృద్ధి పేరుతో ఎవరిపై విరుచుకుపడతారో అని నిత్యం భయాందోళన మధ్య రాజన్న ఆలయ పరిసరాలలో ఉన్న కుటుంబాలు బిక్కుబిక్కుమంటున్నాయి. ప్రధాన రహదారిని విస్తరిస్తామని గొప్పలు చెప్పి, చివరికి వారికి కనీస పరిహారం విషయంలోనూ న్యాయం చేయకుండానే బలవంతంగా కూల్చివేశారు అని అన్నారు. కన్నతల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయించినట్టు, ఇచ్చిన పరిహార మీద కోర్టుకు వెళ్ళమని మాత్రం ఉచిత సలహా ఇచ్చారన్నారు. ఇప్పుడు మళ్లీ పాత ఆంధ్ర బ్యాంక్ రహదారిని ఆలయ విస్తరణ కోసం ఆక్రమిస్తున్నారన్నారు. ఆలయ దక్షిణ ప్రధాన రహదారిలో ఉన్న ఇండ్లు, దుకాణాల యజమానులు ఇప్పటికే గుండె పట్టుకొని బ్రతుకుతున్నారు. పరిహారం నిర్ణయించకుండా, ఎక్కడిదాకా ఆలయం కు రోడ్డును తీసుకుంటారు నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నదని చల్మెడ తీవ్రంగా ఆక్షేపించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

## ప్రభుత్వం చొరవ చూపించాలని మంత్రికి విజ్ఞప్తి చేసిన యూనియన్ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి అని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చొరవ చూపించాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సుబ్బయ్య తాళ్లూరి వేణు తో కలిసి జిల్లా కమిటీ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది నూతనంగా ఎన్నుకున్న జిల్లా కమిటీ ను పరిచయం చేసి అనంతరం పెన్షనర్ల సమస్య తీవ్రతను వారికి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి రాయల వెంకటనారాయణ ఉపాధ్యక్షులు సాదినేని పూర్ణచంద్రరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్ రావు సహాయ కార్యదర్శి కాజా మొయినుద్దీన్ రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణారెడ్డి. సాంబశివరావు తదితర జిల్లా ప్రతినిధి బృందం కలిసిన వారిలో ఉన్నారు

# వృద్ధుని అంత్యక్రియలకు వెస్సో సహాయం




హైదరాబాద్ నవంబర్ 22 నిజాంపేట్ నివాసి అయిన తాళాబత్తుల కన్నయ్యా చారి (71) ఒక ఫౌండ్రీ లో సహాయకుడిగా చిరు జీతానికి పనిచేసేవారు. వయసు మీద పడి, కొద్ది సంవత్సరాల క్రితం ఆయన తన ఉద్యోగం మానివేసినప్పటికీ, అవివాహితుడు మరియు స్వర్ణకారుడు అయిన తన ఏకైక కుమారుడు సతీష్ కుమార్(40) కొద్ది సంవత్సరముల క్రితం పక్షవాతానికి గురైన కారణంగా, కుటుంబం గడవడానికి, కన్నయ్య చారి మరల తన పని లో చేరవలసి వచ్చింది! కొద్ది రోజులుగా అస్వస్థులైన కన్నయ్య చారి, ఇటీవల శివైక్యం చెందారు. పెళ్లయిన వారి ఇద్దరు కుమార్తెల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రం! సహాయం లేకుండా తండ్రి అంత్యక్రియలు కష్టంగా భావించిన సతీష్ కుమార్ సహాయం కోరగా వెస్సో ట్రస్టీలు స్పందించి, గౌరవ దాతల సహకారంతో సతీష్ కుమార్ కు పదివేల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ, తీవ్ర ఆర్థిక సమస్యలతో జీవన పోరాటం చేస్తున్న కుటుంబంలో వృద్ధుని అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి ఆదుకొన్న గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకోడానికే కగార్" పేరు తో ఎన్కౌంటర్లు

## రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు దుర్గం సైదులు



సూర్యాపేట నవంబర్ 22 భారత విప్లవోద్యమంనేత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభలు ఆంధ్ర. తెలంగాణ. ఉమ్మడి రాష్ట్రాలలో సభలు సమావేశాలు జరపాలని కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో రామనర్సయ్య నగర్ లో రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు దుర్గం సైదులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. నవంబర్ మాసంలో అనేకమంది విప్లవోద్యమ నేతలు కామ్రేడ్ రామ నర్సయ్య. జెసిఎస్ ప్రసాద్ .బూటకపు ఎన్కౌంటర్లో మరణించడం జరిగింది. భూమి బుక్తి విముక్తి కొరకు గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాన్నీ ముందుకు తీసుకువెళ్లాలని వక్తలు మాట్లాడారు. నవంబర్ 22 ఇదే రోజున శ్రీకాకుళం గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో ఎందరో అమరులైనారు. అతివాదన్నీ మితవాదాన్ని ఓడించి సరియైనటువంటి పంథా గోదావరి లోయ రైతాంగ ప్రతిఘటన పోరాటమే శరణ్యమని కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి ఆచరణలో నిరూపించారు. దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మనువాదం. హిందూ ఫాసిజం పేరుమీద అనేక విద్వాంసాలు సృష్టిస్తున్నది. "కగార్" పేరు మీద అనేక ఎన్కౌంటర్లను చేస్తూ ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకోవాలనీ బహుళ జాతి కంపెనీలకు. ఆదాని .అంబానీలకు. దారాదత్తం చేసే యోచనలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది. గిరిజన మరియు ఆదివాసిలను .అనేక హింసలు పెడుతున్న పరిస్థితి దేశంలో కొనసాగుతుంది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ హెడ్మాను పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపడాన్ని సిపిఐ %జూ×(మీా%) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. బూటకపు ఎన్కౌంటర్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తుంది. ఇప్పటివరకు జరిగిన ఎన్కౌంటర్లు అన్నింటినీ కూడా ప్రభుత్వ హత్యలుగా పరిగణిస్తూ సెట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం . పోలీసుల చేతిలో ఉన్న మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నాయకులను వెంటనే కోర్టులో హాజరు పరచాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి కామ్రేడ్ బుద్ధ సత్యనారాయణ గారు. రాష్ట్ర రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు గారు. పిఓడబ్ల్యూ స్త్రీ(విముక్తి) తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర కన్వీనర్ వెలుగు వనితక్క ప్రసంగించారు. ఈ సమావేశంలో సుధాకర్ పద్మ యామిని. వెంకన్న దేవమ్మ సీత తదితరులు పాల్గొన్నారు

# బుల్కాపూర్ నాలాను పరిరక్షించండి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 22 నవంబర్ 2025**శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన బుల్కాపూర్ నాలా రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం జన్వాడ, గోపాలపురం, మణికొండ ప్రాంతం వరకూ 22 కిలోమీటర్ల విస్తీర్ణం కలిగి మూసీ నదికి అనుసంధానించ బడినధని స్థానిక వయోజనులు తెలుపడం జరిగినది. ఇట్టి 22 కిలోమీటర్ల మేర అధికారులు చేసిన సర్వే ప్రకారం ముఖ్యమైన నాలా చాలా చోట్ల కబ్జాకు గురైనదని తెలుపడం జరిగినది. ఇక మణికొండ ప్రాంతంలో అధికారుల అశ్రద్ధ కారణంగా నాలా పరివాహక ప్రాంతన్నీ కబ్జా చేస్తు హైరేంజీ అపార్ట్మెంట్లు కడుతున్నను, నాలను పూడ్చి వ్యాపార సముదాయాలను ఏర్పాటు గావిస్తున్న బడా బాబులను కట్టడి చేసే నాథుడు కరువైనారని, పైపెచ్చు విషయం తెలిసినను సంబంధిత రెవెన్యూ, మునిసిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రమని ప్రజలు వాపోతున్నారు. గతంలో ప్రకృతి వైపరీత్యాల వలన కురిసిన వర్షపాతం వలన కామారెడ్డిలో జరిగిన సంఘటన రాబోయే కాలంలో మణికొండలో పునరావృతం జరిగితే అట్టి తీవ్ర పరిస్థితిలో మెట్ట ప్రాంతం నుండి వచ్చే నీటి ప్రవాహానికి డ్రైనేజ్ మురుగు నీరు తోడై ఇప్పటికే పరిసర ప్రాంతాలు ఖబ్జాలకు గురి అయిన పందెం వాగు సరిపోక లోతట్టు ప్రాంతాలు అయిన పంచవటి కాలనీ మొదలుకొని మణికొండ పాత ఊరు, సెక్రెటరీయేట్ కాలనీ, అల్కాపూర్, నెక్నంపూర్ తది తర ప్రాంతాలు నీట మునిగి పోయే ప్రమాదం పొంచి వున్నదని అట్టి ఘోరమైన పరిస్థితి రాక ముందే ప్రజల మేలుకోరి బుల్కాపూర్ నాలా పరివాహక ప్రాంతంలోన్నీ మొత్తం కబ్జాలను తొలగించి అందుకు తగ్గ ప్రణాళిక మొదలు పెట్టాలని డిమాండ్ చేస్తు బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ స్థానిక నాయకులు శనివారం రోజున ప్రజలను చైతన్య పరచాలనే సదుద్దేశంతో బుల్కాపూర్ నాలా పరిసర ప్రాంతాలలో ప్రదర్శన చేయడం జరిగినదనీ బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ పరచారు. ఇట్టి కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, యాలాల కిరణ్, భాను చందర్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, బిందు, రేఖ, సముద్రాల రమేష్, షకీలా రెడ్డి, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.




# ఖమ్మం డిపో ఎదుట

# రూ. 2 కోట్ల స్థలానికి ఎసరు

## అడ్డుకున్న యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు

## సంఘీభావంగా ఇతర యూనియన్ నేతలు

## అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి, ఆ ఇద్దరిని అరెస్ట్ చేయాలి

## ఆర్టీసీ డిపో వద్ద భారీ నిరసన

## భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలంటే ఆర్టీసీ బిడ్డలందరు ముందుకు రావాలి






**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాబలం బ్యూరో)** ఖమ్మం ఆర్టీసీ కార్మికుల విరాళాలతో కొనుగోలు చేసిన భవనాన్ని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న రూ. రెండు కోట్ల రూపాయల విలువ చేసే భూమి ని కాపాడేందుకు ఏపీఎస్ ఆర్టీసీ ఎన్ఎంయు యూనియన్ నేతలు, విశ్రాంత ఉద్యోగులు శనివారం ఖమ్మం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆర్టీసీలోని ఇతర సంఘ నేతల సైతం వీరికి సంఘీభావంగా నిరసన పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2002 కార్మికులకు యూనియన్ నాయకులకు ఉద్యోగులకు విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉండాలని ఖమ్మం డిపో ఎదుట 350 గజాల భవనాన్ని యూనియన్ పేరిట కొనుగోలు చేశారు. నాటి నుంచి ఓ గదిలో యూనియన్ ఆఫీస్ కొనసాగుతుంది. యూనియన్ లోని ఇద్దరు నాయకులు (విశ్రాంత ఉద్యోగులు) అజయ్ కుమార్ ఎల్ ఆర్ కే రావు సుమారు 210 గజాల స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు ఈ విషయం తెలుసుకున్న యూనియన్ నేతలు వారిపై న్యాయపోరాటం చేస్తూనే తాజాగా వారు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం వారు ఆందోళన చేపట్టారు. ఎన్ఎంయు రీజినల్ సెక్రటరీ ఆర్ వి వీరభద్రం, నాయకులు ఆర్ఎస్ రామారావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పాండురంగారావు, ఎన్ ఎమ్ యు మాజీ రీజనల్ సెక్రటరీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ వీ చక్రధర్ రావు, రిటైర్డ్ ఎంప్లాయిస్ రీజినల్ ప్రెసిడెంట్ బివి రావు తదితరులు మాట్లాడారు. ఖమ్మం భవన అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ఆఫీస్ అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. కార్మిక యూనియన్ ద్రోహులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక విరాళాలతో నిర్మించుకున్న ఆఫీసును అక్రమార్కుల నుంచి కాపాడాలన్నారు. యూనియన్ ఆఫీస్ ను అక్రమంగా తన బంధువు బుచ్చి రామారావు పేరుతో , కోర్టు వివాదాల ఉండగా తన కూతురు హర్ష చౌదరి పేరుతో రిజిస్టర్ చేయించుకున్న రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనియన్ రీజినల్ కార్యదర్శిగా ఉండి అక్రమంగా ఆఫీసును తన భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎల్ ఆర్ కె రావు కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ మజ్దూర్ యూనియన్ నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు

# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సర్వజ్ఞ విద్యార్థుల సత్తా




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు. శాంతి నగర్ స్కూల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్ఞాన విజ్ఞాన కేంద్ర వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందచేశారు పదోవ తరగతి కి చెందిన మధు పల్లవి తొమిదోవ తరగతికి చెందిన కోకిల ప్రియ మరియు ఎనిమిదోవ తరగతికి చెందిన జస్మితశ్రీ విద్యార్థులు విజేతలుగా నిలిచారు అనంతరం పాఠశాల చైర్మన్ ఆర్ వి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా వారి జ్ఞానం మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతాయని భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించి పాఠశాల మరియు తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు వారికి సర్టిఫికెట్ అందిందించి వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కొత్త అవతారంలో పత్తి దళారులు

## ఎకరాకు 7 క్వింటాళ్ల వరకే సీసీఐ కొనుగోలు

## " కపాస్ ఆప్ "తో రైతులు కౌలు రైతుల తిప్పలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** పత్తి సీజన్ మొదలయ్యాక, మార్కెట్లో కనబడే దళారులు ఇప్పుడు కొత్త అవతారంలో రంగంలోకి దిగారు, పత్తి రేట్లు ఊహించినంతగా పెరగకపోవడం, అతివృష్టి కారణంగా పత్తి పంట, దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కౌలు రైతుల ఆవేదనను అవకాశంగా మార్చుకుని దళారులు, ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారు, రైతుల నుంచి తక్కువ ధరకు, క్వింటాల్కు 6 వేల నుంచి 6,500 వరకు పత్తిని కొనుగోలు చేసి, సీసీఐ కేంద్రాల్లో అధిక రేటుకు అమ్మే, అక్రమ వ్యాపారం మరింత వేగం పెంచుకుంది, ఈ క్రమంలో దళారులు, భూస్వాముల నుంచి పట్టా- పాస్ బుక్కులను సేకరించి, తమ పేర్లతో కొనుగోలు జరిగినట్లు చూపిస్తూ, పెద్ద ఎత్తున వ్యాపారం జరుపుతున్నారు, పట్టా- పాస్ బుక్కులు, ఇచ్చిన రైతులకు క్వింటాల్కు రూ, 200, నుంచి 500 వరకు అందజేసి మిగతా మొత్తం దళారుల జేబులోకి వెళ్ళిపోతుంది, కొంతమంది పత్తి దళారులు, సిసిఐ ఏర్పాటు చేసిన, కాటన్ మిల్లుల వద్ద మకాం వేసి, "కపాస్ ఆప్ "లో రైతుల పేరు మీద పత్తి కొనుగోలు లేకపోవడంతో, ఆ రైతులను ఆసరాగా చేసుకొని, వారి వద్ద నుంచి పత్తిని కొనుగోలు చేసి, ముందుగా భూస్వాముల వద్ద నుంచి తీసుకున్న పట్టా -పాస్ బుక్కులపై, స్లాట్ బుక్ చేసి, సీసీఐకి అమ్మివేస్తున్నారు, ప్రస్తుతానికి కౌలు రైతులు నిల్వ చేసుకున్న పత్తిని అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,



"కపాస్ ఆప్" సమస్య కారణంగా పత్తి కేంద్రాల్లో కొనుగోలు మందగించడం, మరోవైపు ప్రైవేటు వ్యాపారులు, రైతుల బలహీనతను లాభంగా మార్చుకోవడం, రైతాంగం ఆవేదనను మరింతగా పెంచుతుంది......

# మృతురాలి బంధువులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బొమ్మగాని కోటమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించడం వలన ఈరోజు జరిగిన దశ దిన కర్మ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని కోటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారుమృతురాలి కుటుంబసభ్యులను బంధువులు ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్న కాంగ్రెస్ పార్టీని మనమంతా స్థానిక సంస్థల ఎన్నికలలోగెలిపించుకోవాల్సిన అవసరం ఉందని కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలతో ఇష్టా గోష్టి లో మల్లిబాబు యాదవ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలోబానోత్ నరసింహ నాయక్ మేకపోతుల మహేష్ మృతురాలి కుమారులు బొమ్మగానే ఉపేందర్ బొమ్మగాని రమేష్ బొమ్మగాని శంకర్ బొమ్మగాని సురేష్, సుమలత, బొమ్మ గాని పిచ్చయ్య గురవయ్య శ్రీను, సురభి రమేష్ నాగేశ్వరరావు అనంతుల శ్రీను, పల్లె వెంకట్రాములు, బోనేపల్లి బాబు మరియు తదితరులు పాల్గొన్నారు

## ధర్మపురి ని కమ్మేసిన పొగమంచు...

## ఇక్కట్లపాలైన వాహనదారులు

జగిత్యాల ఓవైపు చలి, మరోవైపు పొగ మంచు ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసింది. జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని పొగ మంచు కమ్మేసింది. దట్టమైన పొగమంచుతో స్థానికులు ఇక్కట్ల పాలయ్యారు. గోదావరినది తీరంలో ఉన్న ధర్మపురి క్షేత్రాన్ని పొగమంచు కమ్మేయడం మరో ఊటి, అరకు లోయను తలిపించింది. పొగమంచుతో తెల్లవారుజామున పారిశుద్ధ్య కార్మికులు?మార్నింగ్ వాకర్స్, ఇంటింటికి తిరిగి పాలుపోసేవారు ఇబ్బంది ఎదుర్కొన్నారు. వాహనదారులు దారి కనిపించని పరిస్థితిలో ఇక్కట్ల పాలయ్యారు. హెడ్ లైట్ వేసుకుని వాహనదారులు వెళ్ళాలని పోలీసులు సూచించారు.

# పల్లెల్లో ప్రతి స్వయం సహాయక సంఘ ఆడబిడ్డ ఇంటికి ఇందిరమ్మ చీరలు

## మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి, దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో, అందోల్- జోగిపేట,డివిజన్లోని అందోల్, వట్టిపల్లి, పుల్కల్, చౌటకూర్, మండలాల్లోని, స్వయం సహాయక సంఘం ఆడబిడ్డలకు, పుట్టింటి సారే మాదిరిగా, ఆత్మ గౌరవంతో కూడిన, నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం తేదీ 23, 11, 2025, మధ్యాహ్నం2.30, గంటలకు వేదిక లక్ష్మీదేవి గార్డెన్స్ సంగుపేట, ఇట్టి కార్యక్రమానికి ఆందోల్- జోగిపేట, డివిజన్ ప్రజలు నాయకులు పాల్గొనగలరని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి క్యాంప్ కార్యాలయం సంగారెడ్డి, వారు తెలియజేశారు.

# వికారాబాద్ నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన స్నేహమేహా)



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి గౌరవ వందనం అందుకున్న స్నేహ మేహా) జిల్లాలో శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని తెలిపారు పోలీసు కార్యాలయంలో నూతన ఎస్పీ గారిని గౌరవంగా స్వాగతించినట్లు తెలిపారు ముఖ్యంగా క్రైమ్ కంట్రోల్ ఉంచడం నా బాధ్యత అని తెలిపారు జిల్లా ప్రజలకు శాంతి భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధి నిర్వహణలో బాధ్యతగా కృషి చేస్తామని తెలిపారు



# స్పార్క్ కుంగ్ ఫు అకాడమీలో దేహాదారుడ్య పరీక్షలు




**రాజన్న సిరిసిల్ల జిల్లా , నవంబర్ 22 (ప్రజాబలం ప్రతినిధి )**రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేడు స్థానిక సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ వెంకంపేట నందు స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ సిరిసిల్ల మాస్టర్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందమందికి దేహాదారుడ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ మాస్టర్ రాజేశం గోదావరిఖని విచ్చేయడం జరిగింది. అలాగే ట్రెజరర్ మాస్టర్ సయ్యద్ యాకూబ్ వరంగల్ వారు విచ్చేసారు. మాస్టర్ రాములు, కదీర్,సాజిద్,రావడం జరిగింది ఇట్టి దేహాదారుడ్య పరీక్షల కార్యక్రమానికి ముఖ్య పరిశీలకులుగా మాస్టర్ రాజేశం వ్యవహరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని మాస్టర్ రాజేశం జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించడం జరిగింది. ఇట్టి దేహాదారుడ్య పరీక్షలు ఎల్లో బెల్ట్ నుండి బ్లాక్ బెల్ట్ వరకు నిర్వహించడం జరిగింది. కుంగ్ ఫు విద్యార్థిని విద్యార్థులు చేసిన విన్యాసాలు,కటాస్, హ్యాండ్ మూమెంట్స్, నాంచాక్, డబల్ నాంచాక్, స్టిక్, స్వార్డ్, టోన్ఫా ఫిట్ లు చాలా అద్భుతంగా ప్రదర్శించడం జరిగింది. వివిధ రకాల బెల్టులు పొందిన వారి వివరాలు. బ్లాక్ బెల్ట్ విభాగం జోర్రిగల వేణు, గజ్జెల శ్వేదిక, లింగం శ్లోక, కంచర్ల శ్రీనిక, కొండ శ్రీరామ్ లు బ్లాక్ బెల్ట్ సాధించారు అలాగె బ్రౌన్ బెల్ట్ విభాగంలో కోడం చైతన్య గౌతమ్ఆనంద్, జావ్వాజీ అబిమన్యు, అజయ సాయి, జయసాయి, గౌరవ్, యుతిక,శ్రీతిక్,ఎల్లే ప్రణవి, అస్లాం, కౌశిక్ లు సాధించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# సీతాఫల్ మండిలో ఐక్యతా పరుగు

సికింద్రాబాద్.. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఐక్యత పరుగు నిర్వహించనున్నట్లు మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఉదయం సీతాఫల్మండిలోని శివాజీ విగ్రహం నుండి చిలకలగూడ గాంధీ విగ్రహం వరకు వెయ్యి మందితో ఐక్యత పరుగు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మహంకాళి జిల్లా బీజేపీ శ్రేణులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని,యువత ఈ ర్యాలీలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉక్కు మనిషిగా భారతదేశాన్ని గొప్పగా తీర్చిదిద్దిన నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.

నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి కుష్బూ గుప్త మాట్లాడుతూ ఐక్యత పరుగులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతికి చేసిన సేవలను స్మరించుకోవాలని ఆమె కోరారు. దశలవారీగా సికింద్రాబాద్ పార్లమెంటులోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈ ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికుల నైపుణ్యం.. రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక

## అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం

## ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ – 22 (ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

సిరిసిల్ల నియోజకవర్గంలోని మహిళలకు జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో






పథకాలకు రూపకల్పన చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. చీరలు మన సంస్కృతి, ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమే కాకుండా సిరిసిల్లలో 130 మ్యాక్స్ సొసైటీలు, 6000 మంది కార్మికులకు ఉపాధి లభించదని వెల్లడించారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18– 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15–18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, విజయ, సాబేర బేగం, రాణి, చైర్మెన్ రాములు నాయక్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న అందోల్ ఆర్టీసీ బస్ స్టాప్ కండక్టర్ డ్రైవర్ల నిర్లక్ష్య ధోరణి





Request letter

Dt. 19.11.2025.

To
The Manager,
TGSRTC Depots,
Narayankhed and Sangareddy

Sir,

Sub:- Request for stopping TSRTC Express Busses- Sangaredy & Narayankhed Depos- at Andole village and Mandal- Reg.

-:O:-

We the villagers, students, and senior citizens of Andole village and adjacent villages of Saibanpet and Chandampet village of Andole Mandal and Govt employees submit humbly state that there is a TSRTC Bus stand at Andole village and Stoppage stage for Ordinary and express busses which was more convenient to all General Public to ascend and descend from the busses at Andole bus stop. Recently the express busses of Narayankhed and Sangareddy Depos are not being stopped saying that the stage of Andole village is deleted from the chart of Ticket issues machine of conductors. As a results of which to go on urgent work to Hyd the Express RTC Buses at Andole stage are not being stopped and General public is suffering a lot for this inconvenience as the Express Buses of Sangareddy & Narayankhed Depos are stopped at Jogipet Bus Stand only. If we want to catch the bus we have to go on Auto – spending Rs.15/- per head. Besides that, there is RDO's Office at Andole and there is also stop of Express buses at this office on request of the public & officials is essential.

We are all the residents of Andole village including adjoining villages are requesting you kindly arrange to allow the TSRTC Express Buses to stop at Andole village RTC Bus stage as it was earlier keeping in view the inconvenience to general public and Government Employees and villagers of Andole(v) and Mandal. Early action in the matter is requested.

Thanking you Sir,

Dt:19.11.2025.
Andole village an d Mandal
1.Senior Citizens & Villagers etc.
2.College and ITI Students.
3. Goverenment Employees.

Yours Faithfully,

Villagers of Andole, Saibanpet, and Chandampet village of Andole Mandal, Sangareddy District.

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** తెలంగాణ ఆర్టీసీ బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యంతో, స్టేజి ఉన్నచోట బస్సు ఆపకపోవడంతో, ఆందోల్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అందోల్ ఎమ్మెల్యే ప్రస్తుత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, సొంత ఇలాక లోనే, పరిస్థితి ఈ విధంగా ఉంది, గ్రామస్తులు,యువకులు, ఉద్యోగులు, తరచుగా ఆర్టీసీ సంస్థకు ఫిర్యాదు చేస్తున్న ఎటువంటి మార్పు రాలేదు, గ్రామస్తులతో ప్రయాణికులతో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్ సిబ్బంది, దురుసుగా ప్రవర్తిస్తున్నారని, వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు, అందోల్ వద్ద స్టేజి లేదు, బస్సు ఆపడం కుదరదు అంటూ, సాకు చూపిస్తూ, బస్సులను స్టేజి వద్ద నిలపడం లేదు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, ఉన్న ఆందోల్ లో స్టేజి లేదని చెప్పడం, ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్ కే సాధ్యమైందని చెప్పవచ్చు, సంగారెడ్డి,నారాయణఖేడ్,మెదక్, సిద్దిపేట,దుబ్బాక,గజ్వేల్, హైదరాబాద్ 1%2, బాన్సువాడ, డిపోలకు చెందిన బస్సులకు స్టాప్ ఉండేలా చూడాలని, అందోల్ గ్రామస్తులు, శనివారం నాడు, సంగారెడ్డి పట్టణంలోని డిపో మేనేజర్లకు, అందోల్ గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు, తరతరాలుగా అందోల్ గ్రామం పేరుగాంచింది, కానీ నేటి ఆధునిక కాలంలో, చరిత్ర అందోల్ గ్రామమును కనుమరుగు చేస్తున్న, ఆర్టీసీ సంస్థ ఉన్నతాధికారులైన, పూర్తి విచారణ జరిపి, చర్యలు తీసుకొని, అందోల్ బస్సు స్టేజి వద్ద బస్సులు ఆపే విధంగా, చర్యలు తీసుకోవాలని వారు గ్రామ ప్రజలు కోరుతున్నారు...

### తెలంగాణ దయాగ్నస్టిక్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ఎం .రజిత

రాజన్న సిరిసిల్ల శనివారం రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత. తెలంగాణ దయాగ్న స్టికె సెంటర్ ను, తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేశారు తెలంగాణ దయాగ్నస్టిక్ సెంటర్లలో నిర్వహించే రక్త నమోనా పరీక్షలను, రిజిస్టర్ ను పరిశీలించి సరియైన రిపోర్టులు అందించి ప్రజల వ్యాధులను అరికట్టులలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. తంగళ్ళపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్లను పరిశీలించి, చిన్నపిల్లల తల్లిదండ్రులకు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించి పిల్లలకు సకాలంలో టీకాలు తీసుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప చేయవలసిందిగా మండల వైద్యాధికారి డాక్టర్ స్నేహ తొ పాటు వైద్య సిబ్బందికి సూచించారు

# హుజురాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం.
రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ.
ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కేటీఆర్ కు భయం పట్టుకుంది.
సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం,అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ.
మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం హిందుత్వమా.బండికి సూటి ప్రశ్న
కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 22**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తీర్పు తెలంగాణ పల్లెల్లో మరోసారి రాబోతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతానికంటే భిన్నంగా ఈసారి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టామని దాంట్లో భాగంగా 18ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికీ ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని,వాటిని తీసుకున్న మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇలాంటి నాణ్యమైన చీరలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా బడ్జెట్ కి అనుగుణంగా నిధులు ఒక్కో రంగానికి కేటాయిస్తున్నామని దాంట్లో భాగంగానే శుక్రవారం నాడు సన్నవడ్లు పండించిన రైతులకి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని ఇది రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు.దాంతోపాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరపై సబ్సిడీ కోసం 60కోట్ల నిధులు,ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం 220 కోట్ల నిధులు మంజూరు చేశామని మొత్తంగా 480 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు.

కౌశిక్ రెడ్డే పెద్ద లంగ,అందుకే హుజూరాబాద్ పరువు తీస్తున్నాడు.ఎమ్మెల్సీ గా విప్ గా హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశావో చర్చకు సిద్ధమా?

కౌశిక్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.కేసీఆర్ ఇంట్లోకెళ్లి,కౌశిక్ రెడ్డి ఇంట్లోకెళ్లి చెక్కులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచే క్రమంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి బొమ్మ లేకుండా పంచడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు? సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అన్నారు.మాట్లాడితే కేసులు పెడుతున్నారని చెప్పే కౌశిక్ రెడ్డి తనపై ఉన్న కేసులు ఏ రకంగా పెట్టారో ఆలోచించుకోవాలని,అధికారులను బెదిరించడం,మీడియా వారిని కొట్టడం,గవర్నర్ ని తిట్టడం,పోలీస్ స్టేషన్ పై బాంబులేస్తా అని బెదిరించడం,ఇసుక వ్యాపారులను బెదిరించడం,క్వారీ వ్యాపారిని బెదిరించడం ఇలాంటి చర్యల వల్ల పోలీసులు చట్టప్రకారంగా కేసులు చేస్తున్నారని అన్నారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే అంటే ఛీ కౌశిక్ రెడ్డా మీ ఎమ్మెల్యే అనే స్థాయికి తీసుకువచ్చావని జనం అనుకుంటున్నారని అన్నారు.ఇకనైన ప్రజలకు సేవ చేయాలని కోరారు.

లొట్టపీసు కేసులో కేటీఆర్ కు ఎందుకంత భయం..

కేసుల విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని పైకి కేసులంటే భయం లేదు అని చెప్తూనే లోలోపల తెగ హైరానా పడుతున్నారని,ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా క్యాబినెట్ నిర్ణయం లేకుండా సొంతంగా 50 కోట్ల పైచిలుకు ధనాన్ని పంపడం చట్టవిరుద్ధం కాదా అని ప్రశ్నించారు.ఇదే కేసులో కేటీఆర్ విచారణకు హాజరైనప్పుడు లొట్టపీస్ అని అభివర్ణించాడని ఇప్పుడు గవర్నర్ కేసుకు అనుమతిస్తే ఎందుకు భయపడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు స్కీముల పేరిట అతిపెద్ద స్కాములు చేశారని వాటి స్కాములు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే ఇప్పుడు భయపడుతున్నారని అన్నారు.

బండి,ఈటెల అభివృద్ధికి సహకరించండి..ప్రణవ్..

బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటెల రాజేందర్ ఒకరినొకరు మాట్లాడుకోవడం కాదని హుజూరాబాద్ అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ కోరారు.రైతుల విషయంలో బీజేపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని చిత్తశుద్ధి ఉన్న పార్టీగా బోనస్ ఇచ్చామని అన్నారు.ఇద్దరు ఎంపీలుగా ఉండి హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశారో తెలుపాలని,మతం పేరు చెప్పి రాజకీయాలు చేయడం కాదని దేవుడంటే అందరికి భక్తి అని అన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం,సుమారు 100 మంది ఎంపీలు మద్దతు పలుకగా ఇక్కడున్న 8 మంది బీజేపీ ఎంపీలు మాత్రం సహకరించట్లేదని అన్నారు.ఇది బీజేపీ పార్టీకి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం,ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ వైపు ఉంది..ప్రణవ్..

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,9 వేల కోట్ల రైతు భరోసా,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,అభివృద్ధి పథకాలు ప్రజా ఆశీర్వాదం పొందాయి అన్నారు.గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న మహిళల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని అన్నారు.కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేసి హుజూరాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

## ఐఏఎల్ మాక్ టెస్ట్లు నిర్వహించడం అభినందనీయం సోమశేఖర శర్మ




**ఖమ్మం నవంబర్ 22 (ప్రజాబలం బ్యూరో)** ఖమ్మం నూతన న్యాయవాదులకు ఉపయోగపడేలా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) మాక్ టెస్టను నిర్వహించడం శుభ పరిణామమని సీనియర్ న్యాయవాది సోమశేఖర శర్మ తెలిపారు. శనివారం మానేరు లా కళాశాలలో ఐఏఎల్ ఖమ్మం జిల్లా, నగర సమితి ఆధ్వర్యంలో మాక్ టెస్ట్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఏఎల్ జిల్లా అధ్యక్షులు లతీఫ్ అధ్యక్షతన జరిగిన సభలో - సోమశేఖర శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడలేనివిధంగా ఖమ్మంలో మాక్ టెస్ట్లు నిర్వహించడం ద్వారా అనేక మందికి ఉపయోగం జరుగుతుందన్నారు. మూడు నెలలకు ఒకసారి ఐఏఎల్ న్యాయవాదులకు శిక్షణా తరగతులను నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఖమ్మం అంటేనే సామాజిక స్పృహ కలిగిన ప్రాంతమని ఈ ప్రాంతంలో ప్రారంభమైన ప్రతి కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తమవుతుందని మాక్ టెస్ట్ కూడా అన్ని జిల్లాల్లో జరిగేలా ప్రోత్సహించాలని ఆయన కోరారు. పరీక్షల్లో పుస్తకాలను చూసి రాయాల్సి ఉంటుందని దీనిని పరీక్ష రాసే వారు గమనించాలన్నారు. నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చేవారు సామాజిక



అంశాలపై, రుగ్మతలపై, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ టెస్ట్లు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 300 మంది అభ్యర్థులు హాజరై పరీక్షలు వ్రాశారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా గౌరవాధ్యక్షులు పారుపల్లి అమర్చంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు, మానేరు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శర్మ, న్యాయవాదులు మామిడి హన్మంతరావు, ఐలు నాయకులు వెంకటేశ్వర్లు, ఎస్వీ రమణ, షేక్ నస్రీన్, కొల్లికొండ శరత్బాబు, రేగళ్ల రాకేష్, ఫర్వేజ్, మధు, -లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి మార్కెట్ యార్డులో నేడే ఇందిరమ్మ చీరల పంపిణీ



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 22(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/మర్పల్లి మార్కెట్, యార్డులోవికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర స్పీకర్,గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు అందజేస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం తేదీ 23%-11-% 2025 ఆదివారం మర్పల్లి మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది కావున ఉదయం 11:00 గంటలకు మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ ఐకెపిఏపీఎం సమ్మయ్య రాష్ట్ర నాయకులు గూడెం రాములు యాదవ్ మరియు అధికారుల ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు

## కేకేసి ఖమ్మం నగర అధ్యక్షులుగా కెంబసర్తి నాగేశ్వరరావు నియామకం





**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాబలం)** ఖమ్మం అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసి) ఖమ్మం నగర అధ్యక్షులుగా కెంబసర్తి నాగేశ్వరరావు గారిని నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ తెలిపారు అట్టి నియామక పత్రాన్ని రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ చేతుల మీదుగా హైదరాబాద్ కేకేసి కార్యాలయం నందు అందచేయడం జరిగింది

ఈ సందర్భంగా కేంబసర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తానని కేకేసి యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు

## వేములవాడ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల మొక్కుబడి సేవలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల మొక్కుబడి సేవలు ప్రతిరోజు సాయంత్రం 6:30 నుండి నిర్వహించబడుతున్నాయి.

ఆది, సోమవారం వంటి భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజులలో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడతాయి. అలాగే భక్తుల సౌకర్యార్థం నిత్య అన్నదాన సత్రం పై భాగంలో ఉన్న నిత్య కళ్యాణమండపంలో నిర్వహించబడుతుంది. భక్తులు ఈ సేవలను వినియోగించుకొని స్వామివారి సేవలు చెల్లించుకోవచ్చని ఆలయ అధికారులు పేర్కొన్నారు.



భీమేశ్వర ఆలయంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, శ్రీదేవి బిభూదేవి సైత అనంతపద్మనాభ స్వామి, ఉత్సవమూర్తులపై ప్రత్యేక పూజ కార్యక్రమాలు భక్తుల సమక్షంలో నిర్వహించారు.

ఈ సేవా కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ, ఆలయ అర్చకులు, వేద పండితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com